Registered No. 1118

విదిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO,

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మద్రాసు 9-9-41 మంగళవారము MADRAS, TUESDAY SEPTEMBER 9, 1941 ★ No. 159

యేలం అమ్మకము

జనార్దనం అండ్ కంపెనీకి చెందిన నీ. బాలకృష్ణమొదలియార్ ఐ.పి. నెం. 1 ఆఫ్ 1941 ఇన్సాల్వెన్సీలో, ప్రింటింగు మెషిన్, పైపులు, సామానులు, డ్రిల్ మెషిన్, లెడ్ కటింగ్ మెషిన్, గుడ్ విల్ తో సహా 1941 సం॥ సెప్టెంబరు 16 తేదీ మంగళ వారం ఉదయం 10 గం॥లకు జి.టి. మద్రాసు, నెం. 133, గోవిందప్పనాయకన్ వీధి వద్ద మెసర్సు ముర్రే అండ్ కంపెనీ, ఆక్షనర్సు వారిచే యేలములో అమ్మబడును.

బెజవాడలోని శ్రీ గోపాల కృష్ణా రైసుమిల్లు కంపెనీ తాలూకు మార్షల్ సన్సు కంపెనీ స్టీం యింజను నె. 44238 K. Class 16 N.H P. శిలిండరుబోరు 11, స్ట్రోకు 24 స్లయిడీలు డయామిటరు 8 స్పీడు 100 for minute గల యింజను. 1

2. డిట్టో కంపెనీ తాలూకు బ్రిటానియా బాయిలరు Q. V./N. 764 tubes 66 N.H P. 18 Licence pressure Original 100 గలది 1

పెద్ద యినప్పెట్టి డబులు లాక్సుగలది 1

డిట్టో సింగిలులాకు గలది 1

ఊడతీసిన డోరియా టిన్నుతేకులు.

ది 17-9-41 తేది సాయంకాలము 4 గంటలుల గాయతు సదరు మిల్లువద్ద వేలంద్వారా విక్రయించబడును. మరతులు వేలం పాట కాలమందు తెలుపబడును.

బెజవాడ 7-9-41 } తమ్మన నారాయణమూర్తి శ్రీ గోపాల కృష్ణా రైసు మిల్లు కంపెనీ మేనేజరు.

WANTED

WRITE TO-DAY FOR OUR FREE Illustrated Booklet and Prospectus with specimen of our Beautiful Art Calendar's Albums and Earn Rs. 50|- to Rs. 100|- monthly by securing orders. No Risk, No Security. Apply, **Glasgow Printing Co., Howrah.**

కావలెను

పేరుగాంచిన మా "గంటమార్కు" నువ్వులపప్పునూనె, 12, 6, 3, 1½ పీశల డబ్బాలతో పట్టుబడి చేయబడినది. స్టాకు వుంచి అమ్ముటకు మదరాసు, కలకత్తా, బెంగుళూరు, హైద్రాబాదు, శికింద్రాబాదు, నెల్లూరు, అనంతపురం, బళ్లారి, బరంపురం, కటకం, కరగపూరు, తాతానగరులందు డిస్ట్రిబ్యూటర్సు కావలెను.

పెనుపోతుల సూర్యనారాయణరావు,
సామర్లకోట, తూర్పుగోదావరిజిల్లా.

కడప మునిసిపాలిటీ, కడప

కడప మునిసిపల్ మహమ్మదీయ సెకండరీ స్కూలునందు, కుట్టుపని నేర్పుటకు తగినయోగ్యతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులలో వారివయస్సు, యోగ్యతలు మొదలగు పూర్తి వివరములను తెలుపవలెను. 27-7-1939 తేదీ జి. ఒ. నెం. 1714 లో తెలిపిన యోగ్యతలు గలవారు మాత్రమే దరఖాస్తు చేసుకొనవలెను. ఉర్దూ మాట్లాడగల్గియుండవలెను. దరఖాస్తులు 30-9-1941 తేదీలోపుగా యీ క్రింది సంతకముదారునకు చేరవలెను.

(సం) డి. సి. బి. వెంకటరావు,
కమీషనరు, కడపమునిసిపాలిటీ.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

9-9-41 మంగళవారం మొదలు

మెట్రోగోల్డ్విన్ మేయరు కంపెనీ వారి టాకీఫిల్మ్

రాణివాసం

A Metro Goldwyn Mayer Picture

MARIE ANTOINETTE

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు యుద్ధవార్తాఫిల్ము చూపబడును.

రాబోవు అరవ టాకీ:—
రాయల్ టాకీస్ వారి
శకుంతల
తేదీకై ఎదురు చూడుడు

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తు॥ డబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0.

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా
No. 2

బెంగాల్ - నాగపూర్ రైల్వేకంపెనీ, లిమిటెడ్.,

(ఇంగ్లండులో స్థాపితము)

పూజా శెలవులకు

మీ ప్రయాణపు యేర్పాట్లు గావించుకొనుడు.

బి. ఎన్. రైల్వేవారు అన్నితరగతులకు తగ్గింపురేట్లు నొసంగెదరు

1941 సం॥ సెప్టెంబరు 11 వ తేదీనుండి అక్టోబరు 16 వ తేదీవరకు టిక్కెట్టు కొన్న తేదీనుండి 45 దినములవరకు ప్రయాణముచేయుటకు రిటరన్ టిక్కెట్లు యివ్వబడును. కాని 45 రోజులు గడిచినను లేకపోయినను, 1941 సం॥ నవంబరు 17 వ తేదీలోపుగా తిరుగు ప్రయాణము పూర్తిచేయవలెను.

1, 2, ఆప్పర్ కంబైన్డు, 1 అండ్ అప్పర్, ఇంటర్ తరగతులకు రానుపోను ప్రయాణములకు

1¼ వంతు సింగిల్ చార్జియున్ను

3 వ తరగతికి 1½ వంతు సింగిల్ చార్జియున్ను

దూర పరిమితి ననుసరించి వసూలుచేయబడును.

మోటారుకార్లకు తగ్గింపులు:—మోటారు రాంపులు గల యే రెండు క్లాసుల మధ్యనైనను, ఒక్క ప్రయాణపు ఛార్జీకే (యజమాని భాగ్యతమీద) 1, 2 అప్పర్ కంబైన్డు 1 వ మరియు అప్పర్ తరగతులకు రెండు ప్రయాణములకు, పూజా శెలవుల చౌక రిటరన్ టిక్కెట్లు గలవారికి చౌకగా యివ్వబడును. పూర్తి వివరములకు:

స్టేషన్ మాస్టర్లు లేక పబ్లిసిటీ ఆఫీసరు, కలకత్తా

అనుభవ హోమోపతి వైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనభవచికిత్సలు, వేర్వేరుభాగములుగా తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథముదగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును, నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధ మిచ్చువచ్చును. ఇయ్యది హోమోపతి వైద్యకళాశాలవారి పాఠ్యగ్రంథము. వైద్యులకు అత్యవసరమైన గ్రంథరాజము. నిరపాయకరమగువిధమున యింజెక్షనుమందులు తయారుచేయువిధానము. యింజెక్షనుచేయు విధానము, యిందు విపులముగా వ్రాయబడినవి. దీని వెల రు. 3-0-0.

హోమోపతి మెడికల్ హాల్,
కింతాడకోటపాడు పోస్టు, విశాఖపట్నం జిల్లా.

నోటీసు

తిరుపతి డి॥ ము॥ కోర్టులో
Claim 269 of 1939 E. P. 83/1941.

వాది, డిక్రీహోల్డరు:—ది తిరుపతి కో-ఆపరేటివ్ టవున్ బ్యాంకు లిమిటెడ్.
vs.
ప్రతివాదులు—జడ్జిమెంటు డెటార్సు, (రెస్పాండెంట్సు):—1. వట్యం కొత్త సుబ్బయ్య, 2. వట్యం సీతారామయ్య, రె. ది. అఫిషియల్ రిసీవరువారు, చిత్తూరు.

పై నెంబరులో కాబడిన ఆయక డిక్రీ మేరకు చేరవలసిన బాకీకిగాను పై నెంబరు యెగ్జిక్యూషన్ మన్వు రు 2764-1-9 లకున్ను ఖరదరువడ్డీ ఖర్చులున్ను రాబట్టుకో గలందులకున్ను క్రింద వుదహరించియుండు షెడ్యూలుదాఖలా ఆయకసొత్తులను యేలమునకు కోరినందుపై కోర్టువారివలన సదరు సొత్తులను తిరుపతి డి. ము. కోర్టునద్ద 24-9-41 తేదీ 11 గంటలకు యేలం వేయబడును. కోర్టువారి upset price రు. 4000 నిర్ణయించియున్నారు.

SCHEDULE.

చిత్తూరు కడప రి॥ డి॥ తిరుపతి సబ్ డి॥ తిరుపతి టవున్ III వార్డుకు చేరిన కొత్త పీఠి దక్షిణపు శ్రేణిలో మునిసిపల్ నెం 6/2602, 2402, 2403, 2404 బరు గల యిల్లు పీఠికి దక్షిణం, తూములూరు సుబ్రహ్మణ్యంగారి యింటికి పశ్చిమ ఆకుతోటపీఠి లోని మునిసిపల్ సందుకు వ॥ చేబియ్యం వెంకట్రామయ్య యింటికి తూ॥ యీమగ్య తూ॥ పశ్చి అంకణములు 4 వు॥ దక్షి॥ అం 24 మార్పు అంకణములు 96 గల గట్టుగార మిద్దె యిల్లు యిందుకు సంబంధించిన పెరడు, కొళాయి, బావిన్ని యింటికి తూ॥ పశ్చి గోడలు పొత్తులు మిగతగోడలు పూరాభాగ్యమున్నూ యింటి అడుగునేల పైకప్పు, తలుపులు, ద్వారబంధనములు గవాక్షులు, అలమరలు, వాస్తువాల్వెంచి సహా.

పి. కె. విజయరాఘవన్, బి ఏ.,
జిల్లాకోర్టు వకీలు (డిక్రీహోల్డరుపరం),
తిరుపతి.

మీరు తక్కువ చెల్లించి
ఎక్కువ ప్రతిఫలము పొందుదురు.

ఆంధ్ర
ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్



లో ఇన్స్యూరు చేసినట్లయిన
ప్రధాన కార్యస్థానము, మచిలీపట్నము
బ్రాంచీలు : మద్రాసు, నాగపూర్, కలకత్తా, ఎర్నాకులం, అనంతపూరు, బరంపురం.
(మద్రాసు బ్రాంచి : ఆంధ్రా యిన్స్యూరెన్సు భవనములు తంబుచెట్టివీధి, మద్రాసు.
A.N.16)

1941 వ్యాలుయేషను సం॥
అమలులోనున్న వ్యాపారము 1¾ కోట్లు.
ఆస్తుల విలువ 84 లక్షలకు మించినది.
జీవితనిధులు 31 లక్షలకు మించినవి.

నోటీసు

నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం వాస్తవ్యులు, శ్రీ మేనకూరి దశరథ రామరెడ్డిగారు, మా కంపెనీ తరఫున "పట్టాదార్ల డైరెక్టరుగా" ఎన్నుకొనబడిరని తెల్పుటకు మిగుల సంతసించుచున్నాము.

మచిలీపట్నం, 8-9-1941. } ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

1941 సం॥ సెప్టెంబరు 1-వ తేదీనుండి మద్రాసులోని అన్ని ఆఫీసులలోను (హెడ్డాఫీసు సహా) కరెంటు అకౌంట్లుమీద సంవత్సరమునకు నూటికి ¾ (ముప్పాతిక) చొప్పున మాత్రమే వడ్డీ యివ్వబడును.

CHEMICALS
MINERALS & FERTILISERS
R. S. KOTHARY & Co.
Post. Box. 630. CALCUTTA. PHONE-B.B.562.

బహిష్టు వికారణమువల్లనైన అగిపోయిన గర్భమును మున్నగువాటికి "బులుప్రవర్తిని" గవర్నమెంటు రిజిష్టర్డు, నిరపాయకరమైనది. ఒకరోజులో చక్కపరచును. రు. 2/- "పర్యలి" నంతానవిరోధమునకు తాత్కాలికమునకు రు. 1/8/-. శాశ్వతమునకు రు. 3/- Kaviraj R. N. Chakravarty, 24, Debendra Ghosh Road. Bhowanipore. Calcutta. Phone South 308.

FREE
FRENCH ART PICTURES.
Taken from real lives of young girls in very charming poses. Samples against As. 6 postage stamps with catalogue Free.
D. G. SUPPLY Co.
Dealers in Photo Goods.
Post Box. 22. Lahore.

నోటీసు లు

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో
S. C. 31/41 I. A. 116/41

వాది:—పాటూరు వెంకన్న.
ప్రతివాది:—అండాల యుర్రిగాడు.

పై నెంబరులో default order రద్దు చేయించగోరి వాది దాఖలుచేసిన పిటిషను 18-9-41 తేదీకి వాయిదా పడినది. అందుకు ప్రతివాదికిగల ఆక్షేపణ పైతేదిని పైకోర్టులో తెలుపుకోవలెను.

శ్రీకాకుళం 4-9-41 } రొక్కం లక్ష్మీనరసింహం, వాదితరపు వకీలు.

అడవిసరకు అమ్మకము—ఫారెస్టు డిపార్టుమెంటు - జయపూరుసంస్థానం.

జయపూరు సంస్థానములోని వివిధ మలకు ఫారెస్టురేంజీలయందలి పెక్కు రకముల అడవిసరకులు ది 17-9-41 వ తేదీన మధ్యాహ్నము 12 గంటలకు పార్వతీపురం (బి.యన్. రైల్వే)వద్ద అమ్మబడును. మిగతా వివరములకు యీక్రింది అడ్రసునకు వ్రాసుకొనుడు:

"చీఫ్ ఫారెస్టు ఆఫీసరు, జయపూర్, (కోరపుట్ జిల్లా.)

ఎస్. శంకర్ అల్వా,
బి. యస్సి., (ఎడింబరో)
చీఫ్ ఫారెస్టు ఆఫీసరు, జయపూర్ సంస్థానం, జయపూర్.

మద్రాసు స్మాల్ కాజు కోర్టు
సూటు నెం. 6166 ఆఫ్ 1941

వాది:—హెచ్. యస్. దవే.
ప్రతివాదులు:—యన్. వెంకటేశ్వరరావు నాయుడు, యన్. సావిత్రి.

ప్రోనోటుతాలూకు బాకీ రు. 890/- లకు వేసిన పైబావా 25-9-41 తేదీ ఉదయం గం॥ 10-30 లకు పరిష్కారమునకు చీఫ్‌కోర్టుకు వాయిదా వేయబడినది.

యస్. రామనాథదవే,
వాదితరపు అడ్వకేటు.

శ్రీకాకుళం డి॥ ము॥ కోర్టులో
S. C. 163/1941.

వాది:—యార్ల చిన్నవాడు.
ప్రతివాది:—బండి రామజోగి.

పై కోర్టులో రు 50-7-6 లు రాబట్టే నిమిత్తం ప్రోనోటుపైని తెచ్చిన దావాలో తే 27-9-41 దీని ప్రతివాదికి గల ఆక్షేపణ పైతేదీని కోర్టులో తెలియపర్చుకోవలెను.

శ్రీకాకుళం 8-9-1941 } రొక్కం లక్ష్మీనరసింహం, వాదితరపు వకీలు.

తిరువళ్లూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టు
O. S. No. 385/1941, I. A. 57641

వాది:—తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ.
ప్రతివాదులు: ఆలూరు సుబ్బనరసయ్య వగైరా.

పై నెంబరులో వాది, ప్రతివాదులపై ప్రతివాదులకుగాను బైటి కొడియంబట్టు యితర రైతులకు ప్రతినిధిగా చేర్చి ప్రతివాదులపై దావా చేయుటకు అనుమతి యివ్వవలయునని మనువు దాఖలుచేసినందుపై సదరు మనువు 19-9-41 తేదీ వాయిదా వేయబడియున్నది. ఇందు కు ఆక్షేపణ గలవాళ్లు ఆ దినము కోర్టులో 10 ఘంటలకు హాజరై తెలుపుకోవలసినది.

T. E. Srinivasa Raghava Chari,
Plaintiff's Agent, 6-9-41.

చిత్తూరు జిల్లాజడ్జి కోర్టులో
O. P. No 32 of 1941

మరణించిన V. తిమ్మారెడ్డి విమయమై పిటీషనరు:—V. వెంకటరెడ్డి.

ఇందు మూలమున తెలియజేయునదేమనగా, 22-11-1933 తేదీలో మరణించిన V. తిమ్మారెడ్డిపేరట యుండు C/1,250374 నుంచి C/1,250382 వరకుండు నంబర్ల ప్రతియొకటి రు 1000 లు విలువగల పోస్టల్ సర్టిఫికెట్టులు తనకు చేరవలెనని ఇండియన్ సక్సెషన్ ఆక్టు 370, సెక్షన్ అనుసరించి వార్సు సర్టిఫికెట్టును పొందుటకుగాను పైమనువుదారు పిటీషన్ పెట్టుకొనియున్నందున సదరు మనువు 2-10-1941 తేదికి విచారణకు వాయిదా వేయబడియున్నది.

ఆక్షేపణలున్నవారు ఆరోజు 10 గం॥కు స్వయముగా గాని, వకీలుద్వారాలున గాని హాజరై ఆక్షేపణలను తెలుపుకోవచ్చును. లేనియెడల ఎక్సుపార్టీగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలుసుకోవలెను.

చిత్తూరు 7-9-41 } సి. వెంకటరమణఅయ్యర్, మనుపుదారు అడ్వొకేటు.



గంటల పంచాంగం

శ్రీవృష సం॥ భాద్రపద బ॥ పంచమి 1941 సం॥ సెప్టెంబరు 10 బుధవారం

బు॥ పం తె 4 10 అశ్వ ఉ 6-21 వర్జ్యం సా 4-57 మొ 6-43 కు.

బా॥ షష్ఠి సెప్టెంబరు 11 గురువారం

గు॥ షష్ఠిపూర్తి భ ప 8-52 వర్జ్యం రా 10-13 మొ 11-59 కు.

ఆంధ్రపత్రిక

1941 సం॥ సెప్టెంబరు 9-వ తేది మంగళవారము

మిల్లుగుడ్డల పరిశ్రమ

భారతప్రభుత్వసభ్యుడగు సర్ హెచ్. పి. మోడీగారి అధ్యక్షతను బొంబాయియందు నిన్న ప్రారంభమైన గుడ్డలపరిశ్రామికుల సమావేశము, చాల ముఖ్యమైనది. ఈ దేశమున ప్రజలకు గావలసిన గుడ్డలలో చాలభాగము, దేశీయ పరిశ్రమలయందే తయారగుచున్నవి. కాని ఇంకను సాలీనా రు 20-15 కోట్లు విలువగల సరకు విదేశములనుండి దిగుమతి చేసుకొనవలసి వచ్చుచున్నది. ప్రస్తుత యుద్ధపరిస్థితులవలనను, జపానుపై జూలైనెలాఖరు నుండియు ప్రారంభింపబడిన ఆర్థిక ఆంక్షలవలనను, విదేశములనుండి దిగుమతులు చాలవరకు తగ్గిపోయెను. ఆ లోటునుగూడ ప్రస్తుతము దేశీయపరిశ్రమలే భర్తీచేయవలసియున్నది. దీనికితోడు, యుద్ధ పరిస్థితులచే పెరిగిపోవుచున్న భారత ప్రభుత్వసైన్యములకును, ప్రాచ్య రంగములలో పోరాడుచున్న మిత్రమండలి సైనికులకును దుస్తుల సప్లై చేయవలసిన భారముగూడ భారత దేశముపైపడినది. ఈ విధముగ సప్లయిలు తగ్గి, గిరాకీ అధికమగుటచే, వర్తకులు గుడ్డలధరలను హెచ్చించుచున్నారు. ప్రజాసామాన్యమును ఈ హెచ్చుధరలబాధనుండి తొలగించుటకును, ఉత్పత్తిని హెచ్చించుటకును, మార్గాంతరములనాలోచించుబాధ్యత ఈ సమావేశముపైయున్నది.

యుద్ధ పరిస్థితులచే ముడిపదార్థములధరలు హెచ్చినను గుడ్డలధరి పెరుగుదలలకును, వానికినిఎక్కడను పోలిక గనుపింపదు. అదిగాక, ప్రజాసామాన్యమునకు విక్రయించు వెలల కంటె, భారతప్రభుత్వ సైనికశాఖకు సప్లై చేయు సరకునకు సరింత హెచ్చుధరల పుచ్చుకొనుచుండి రని అధికారులుఆరోపించుచున్నారు. అట్టి నిజమగుచో, పారిశ్రామికులు, యుద్ధ పరిస్థితులను స్వలాభము నధిక మొనర్చుకొనుట కుపయోగించుకొనుచుండిరని చెప్పవలసియుండును. అట్టి స్థితిలో ప్రభుత్వమువారు గుడ్డలధరలకు కంట్రోలు నేర్పఱచి, న్యాయమగు వెలలకు గుడ్డలు సప్లై యగునటుల జూడవలసియుండరు. కాని, దేశమున తగినంత సరకు ఉత్పత్తియగుచుండునంతవరకు, ధరల సమస్యను సప్లైసమస్యను గూడ సంతృప్తికరముగపరిష్కరించుట సాధ్యము గాదు.

ప్రభుత్వమువారు సరిగ కృషి సల్పుచో నిది దుస్సాధ్యము గాదు. అదృష్టవశమున, భారత దేశమిచ్చిన గుడ్డల సప్లైలకు పూర్తిగ మిల్లులపై నే ఆధారపడియుండలేదు. పురాతనమునుండియు నచ్చుచున్న చేనేత మగ్గము లింకను నిలిచియున్నవి. ఇటీవల మిల్లులు విశేషముగ హెచ్చినను గూడ, ప్రజలకు కావలసిన గుడ్డలలో ఇంచుమించు పెద్దభాగ మింకను, చేనేత మగ్గములే సప్లై యొనర్చుచున్నవి. ఈమగ్గములు తమకు కావలసిన నూలుకొరకు దేశీయమిల్లులపైనను, విదేశములనుండి దిగుమతులపైనను ఆధారపడి యున్నవి. 1938-39 సం॥న 36459 వేలపౌనుల నూలు ఇందుకొరకు దిగుమతి యైనది. 1303246 వేల పౌనుల నూలు దేశమునందలి మిల్లులలో తయారయ్యెను. ప్రస్తుతము విదేశములనుండి నూలుదిగుమతులు తగ్గుటచే, చేమగ్గములకు, సరసమగు వెలలకు తగినంత సరకు లభింపక చిక్కుపడుచున్నారు. చాలమగ్గములు పనిలేక మూలపడవలసి వచ్చుచున్నది. మిల్లులన్నియు, చేమగ్గములతో, పోటీకిదిగి గుడ్డలను సప్లై చేయుటకే ప్రయత్నించుటకంటె, వానిలో కొన్ని నూలు తయారుచేసి చేమగ్గములకు సప్లై చేయుటకు పూనుకొనునెడల, ప్రజాసామాన్యమునకు గావలసిన సాధారణమగు రకముల గుడ్డలలో చాలభాగము దేశమునందలి చేమగ్గములు తయారుచేయగల్గును. చేమగ్గములు తయారుచేయని కొలురకపు గుడ్డలను, సైనికశాఖకు గావలసిన గుడ్డను, మిల్లులు తయారుచేసి సప్లై చేయనచ్చును. 40, 60 నెంబరులకంటె సన్ననూలును, అరుదుగదప్ప, చేమగ్గములు లుపయోగించవు. ఆరకముల గుడ్డ లసప్లై చేయు భారమును చేమగ్గములకు వదలివేయునెడల మిల్లులకు, చేమగ్గములకు పరస్పరము పోటీగూడ తొలగిపోవును. గుడ్డల ఉత్పత్తి సమృద్ధిగ లభించును. ధరలసమస్యగూడ దానియంతట నదియే సరిష్కారమగును.

కోడూరునారింజ

"ఆంధ్రదేశమున నారింజ పెంపకమునందు కడపజిల్లా అగ్రస్థానమును వహించుచున్నది. తరువాత కృష్ణా గుంటూరు జిల్లాలు. ఆంధ్రేతర మండలములలో తంజావూరు, ఉత్తరార్కాడు, మధుర, మలబారు జిల్లాలు చెప్పదగియున్నవి" అని శ్రీ గోటేటి జోగిరాజుగారు "పండ్లు" అని ప్రచురించినగ్రంథమున వ్రాసిరి. వారు ప్రతిమండలమునందును 1938-39 సంవత్సరములలో నెన్నెన్నయెకరములలో పంట కుపయోగపడుచున్నవియు వివరించిరి. కడపలో 3881 యెకరములలో నారింజపంట పండించుచున్నారు. కృష్ణాజిల్లాలో 2878 యెకరములును, గుంటూరు జిల్లాలో 2150 యెకరములును యీ పంటక్రింద నున్నవి. ఆంధ్ర మండలము లన్నింటిలోను 16971 యెకరములందు నారింజపండ్లుత్పత్తి అగుచున్నవి. ఈ రాష్ట్రమున వివర మండలములందు 7012 యెకరములందీపంట పండుచున్నది. ఇది మన ఆంధ్రరాష్ట్రమున ప్రధానమగు పంటయనియు, దీని యుత్పత్తివ్యాపారములయందత్యాతమగుశ్రద్ధ వహించవలసినయు, ప్రత్యేకము చెప్పనక్కరలేదు. మన రాజధానిలో నలింగు 15 కోట్ల నారింజలనుసుమారు గాక యితర రాష్ట్రములనుండియు ఇతర దేశములనుండియు గూడ పీనిదిగుమతి జేసుకొనుచున్నామని తెలుసుకొన్నయెడల యీ రాష్ట్రమునవే వీని యుత్పత్తి హెచ్చుపజేయుటకును మంచి జాతులను పండించుటకును, వీనియందు వ్యాపారము చక్కగ జరుగుటకును దగిన శ్రద్ధ వహించవలసియుండునని తెలియగలదు.

ఎంత పంట పండించినను అమ్ముకమునకు దగినటుల సిద్ధముజేయుట కష్టము. ఈ విషయమునను భారత ప్రభుత్వపు అగ్రికల్చరలు మార్కెటింగు అధ్యక్షుడు శ్రద్ధ వహించవలసి యుండును. ఇదివరలో చాల సాలదినుసులు, పొగాకు, బంగాళాదుంపలు, ద్రాక్షపండ్లు మున్నగువాని మార్కెటింగును గురించి నివేదికలు ప్రకటించిరి. నారింజపండ్లు యితర పండ్లు మార్కెటింగు, గ్రేడింగును గురించియు శ్రద్ధవహింపవలసియున్నది. ఈ సందర్భమున కొన్ని గ్రేడింగు సెంటర్లనుమాత్రము స్థాపించుచున్నటుల దెలియుచున్నది. అట్టివాని నేకడపజిల్లా కోడూరులో నొకదాని నియోర్పరచినటుల మావిలేఖరివ్రాయుచున్నాడు. ఆ సెంటరును కలెక్టరుగారు ప్రారంభించుచు "ఈదౌర్భాగ్యపు బీదజిల్లాలో ఆరంజిపండ్లు ఉత్పత్తియగుట గొప్ప అదృష్టము. కాని, వీనియొక్క ఆర్థికప్రయోజనమును అనుభవించుటకు దగిన శ్రద్ధను ప్రజలు తీసుకొనకుండుట చాల విచారకరము" అని చెప్పిరి. ఆ ప్రయోజనము నిష్పటికైనను ప్రజలు తెలుసుకొనునటుల ప్రభుత్వమువారు తోడ్పడబూనుట ప్రశంసింపదగియున్నది. 1937 లో పండ్ల ఉత్పత్తిదారుల సంఘనిర్మాణముతో ఉత్పత్తి క్రమక్రమముగ పెంపొందుచుండగా నిపుడు మార్కెటింగు, గ్రేడింగు సౌకర్యములతో వీని విలువ హెచ్చగలదు. బుట్టలు కిట్టునపుడు పైనమాత్రము మంచిరకము పండ్లనుబెట్టి రెండవరకము మధ్యను మూడవరకము అడుగునను బెట్టుట మోసమగును. రకమువారీ, జాతివారీ బట్టి దినుసులు సిద్ధముజేసి వెలలలో వ్యత్యాసముతో అమ్ముకొనువారికిని నమ్మకము గలుగగలదు. ఈ గ్రేడింగు సెంటరుయొక్క ప్రయోజనమును ఉత్పత్తిదారులు తెలుసుకొన్నయెడల మంచి లాభములను బడయగలరు.

స్పిట్సుబర్గెను ఆక్రమణ

స్పిట్సుబర్గెన్ దీవులను ముందుగ ఆక్రమించుటలో, బ్రిటిషు అధికారులు చాలదూరదృష్టితో వ్యవహరించిరని చెప్పవలసియున్నది. నార్వే ఉత్తరతీరమునకు కొన్ని మైళ్లదూరమున శీతల మండలమునందున్న ఈ దీవులవలన ప్రయోజనమేమి యని చాలమందికి సందేహము గలుగవచ్చును. ఆర్కిటిక్ సముద్రమందున్న బొగ్గుసప్లైలు, బ్రిటనుకు అంతగ నుపకరింపని విషయము నిజమే. బ్రిటను బొగ్గును ఇతర దేశములనుండి తెచ్చుకొనవలసిరాదు. కాని నార్వే ఉత్తరభాగమునకును, ఫిన్లండుప్రాంతములకును, ఈ దీవులందు లభించు బొగ్గు చాలవరకు ఉపయోగించును. సంవత్సరముపై గా జర్మనులు నార్వేయందున్నను స్పిట్సుబర్గెను దీవులలోని బొగ్గును విశేషముగ నుపయోగించక పోయినను, రష్యాయుద్ధముతో పరిస్థితులు మారినవి. రష్యావారు వ్యతిరేకులకు వచ్చు జర్మనులకు బొగ్గుగనులు విశేషముగ నుపకరింపనచ్చును. బ్రిటిషుసైన్యములు ముందుగనే ఇపు డాదీవుల నాక్రమించుటవలన, జర్మనులక్కడ ప్రవేశించుటకు వీలులేకుండ జేయబడెను.

అంతకంటెను గూడ సైనికదృష్టిలో మిత్రమండలి కిపుడీ దీవులు ఉపయోగ మధికమైనది. ఆ దీవుల మీదుగా, మిత్రమండలి, ఉత్తరతీరమందు రష్యనులకు సహాయ మంపుటకు అవకాశము లభించినది. గ్రీన్లాండు, ఐస్లాండు సరకు అమెరికా ఇదివరకేతన నౌకలకు బాటల నేర్పరుచుకొనినది. ఇక నచటనుండి స్పిట్సుబర్గెన్ దీవులకు రానచ్చును. అమెరికా రష్యాకు సహాయమునంపుట కీమార్గము చాల అనుకూలపడగలదు. అట్లోలయను డిసేసినందుకు, అపుడపుడవస్తా, ఈ ప్రాంతమంతయు మంచుగట్టి కట్టియుండుచో నౌకలలో నౌకలు ప్రయాణముసల్పుటకు వీలుండదు. కాని, అపుడు గూడ విమానముల మీదుగ సహాయమంపుటకు వీలుండును.

బట్టలమిల్లు యజమానుల కర్తవ్యము

అవసరములకు తగినంతసరుకు ఉత్పత్తిచేయవలెను

కొత్త ఇండియా ప్రభుత్వసప్లయి మెంబరు ఉద్బోధము

ప్రభుత్వయాజమాన్యమున బొంబాయిలో సభ

బొంబాయి, సెప్టెంబరు 8:—

ఇండియా ప్రభుత్వమువారిచే సమావేశపరుపబడిన బట్టలమిల్లు పారిశ్రామికులసభ బొంబాయి మిల్లుయజమానుల సంఘభవనములో నేడు మధ్యాహ్నము 8 గంటలకు ప్రారంభమయ్యెను. ఇండియా ప్రభుత్వ సప్లయిమెంబరు సర్ హోమీమోడీగారు అధ్యక్షత వహించిరి. ఇండియా ప్రభుత్వ పక్షమున వాణిజ్యసభ్యుడగు సర్ రామస్వామి మొదల్యార్ మున్నగు 8 మంది యు బొంబాయి ప్రభుత్వపక్షమున ముగ్గురును, బొంబాయి మిల్లు యజమానుల సంఘప్రతినిధులు, అహమ్మదాబాదు మిల్లు యజమానుల సంఘ ప్రతినిధులు, బెంగాలు, సం॥ రా॥ బరోడా మిల్లుల ప్రతినిధులు సభలో పాల్గొనిరి. సభకు ఆహ్వానింపబడిన మరి 7 గురిలో సర్ విట్టర్ సాహసుగా గుండిరి.

సభవారు 3 గంటల సేపు చర్చలు జరిపిరి. తిరిగి సభ రేపు జరుగును.

సర్ హోమీమోడీ ఉద్బోధము

సభ పూర్తియైన తరువాత ఈ క్రింది ప్రకటనము గావింపబడెను:—

భారతదేశమునందలి మిల్లు పారిశ్రామికులందరిసభ నేడు బొంబాయిలో జరిగెను. ఇండియాప్రభుత్వ సప్లయిల మెంబరు సర్ హోమీమోడీ, వాణిజ్యసభ్యుడు సర్ రామస్వామి మొదల్యార్ గారలు సభలో పాల్గొనిరి.

సర్ హోమీమోడీగా రీక్రిందివిధముగా చెప్పిరి:—

మిల్లు యజమానుల యెదుట నేను క్రొత్త హామీలలో నగపడుచున్నందుకు క్షమింపవలెదను. వినను, మిల్లు యజమానులవలె నాలో చించుటకు నేనింకను మానలేదు. మూడు వారములక్రిందనే కదా నేనును మీవలె ఒక మిల్లు యజమానిగా నుంటిని. కనుక చేను చెప్పినమాట మీకు అశ్చర్యము కలిగింపదు.

ప్రభుత్వపక్షమున సభలో పాల్గొనుచున్న సభ్యులు చాల విస్తారముగా నున్నందులకు గూడ చేను క్షమాపణ వేడవలసియున్నది. కాని, చాల ముఖ్య విషయములు విచారింపవలసియుండుటచేతను, ఈవిషయములు అనేక ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వగుటచేతను ప్రభుత్వమువారి పక్షమున నింతమందిని నియమింపవలసివచ్చెను. వీరితోబాటు దేశమునందలి మిల్లుల యజమానులుగూడ చాలమంది సభలో పాల్గొనుచున్నారు.

మిల్లుల కర్తవ్యము

ప్రపంచమందంతట కోటానుకోట్ల ప్రజలు తమప్రాణములకై పోరాడుచున్న ఈ విషమ సమయమున ప్రపంచముపై విచ్చలవిడిగా విహరించుచున్న పశుబలమును ప్రతిఘటించుటకు మన యావచ్ఛక్తులను వినియోగింపవలసిన ఈ సమయమున బట్టలమిల్లు పరిశ్రమ తన విధ్యుక్తమును నిర్వహించునని నేను విశ్వసించుచున్నాను. ప్రస్తుత స్థితిగతులను అవకాశముగానొని అధర్మముగా తమ స్వార్థమునకై ప్రయత్నింపమనియు, ప్రభుత్వమువారికిని, తమకును గూడ న్యాయముగా ప్రవర్తింతుమనియు చాల మిల్లు యజమానులు వాగ్దానముచేసి, తమ వాగ్దానమును నెట్లింపిరి. కాని, యుద్ధప్రయత్నమునకు తోడ్పడనివారు, ప్రస్తుత స్థితిగతుల వలన పూర్తిగా లాభపడదలచినవారు కొందరుండిరి. నేను అన్ని విషయములు వివరించి చెప్పిన మీదట, ఇదివరలో తోడ్పడినవారు ద్విగుణీకృతముగా తోడ్పడుదురనియు, ఇదివరలో ఉదాసీనభావము కనబరచినవారు తమవిధ్యుక్తమును గ్రహించి, స్థితిగతులు దేశమునకు అనర్థదాయకముగా పరిణమింపకుండ చేతురనియు నమ్ముచున్నాను.

భారతదేశముయొక్క అవకాశము

'ఈస్టరన్‌గ్రూపు' దేశములలో సాధారణ ప్రజలకును, సైనికులకును వస్త్రములను సప్లయి చేయు దేశములలో భారతదేశము ముఖ్యమైనదిగా నున్నది. ఒకసంవత్సరము నుండియు భారతదేశమునకు కావలసిన వస్త్రములు, ఈస్టరన్‌గ్రూపు దేశములకు కావలసిన వస్త్రములు చాల హెచ్చినవి. అవసరములకు తగినంతగా వస్త్రము లిటీవల తయారగుటలేదు. భారతదేశప్రజలు స్థితిగతులకు తగినట్లుగా వ్యవహరించి తమలోదాము ఒడంబడికలు చేసికొనియు, తమప్రయత్నముల నినుమడించియు మనల నెదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించుటకు సాధనములు కనుగొనెదరని నేను నమ్ముచున్నాను.- అని సర్ హోమీమోడీగారు చెప్పిరి.

తరువాత సర్ హోమీమోడీగారు ప్రస్తుతము యుద్ధమునకు కావలసినవస్త్రములు, ఇకముందు కావలసిన వస్త్రములనుగూర్చి ప్రస్తావించిరి.

అనంతరము మిల్లుయజమానులు సభవారిరెండుట విచారింపబడుచున్న సమస్యలవిషయమై తమతమ అభిప్రాయములను తెలిపిరి.

సభ యింకను జరుగుచున్నది. రేపుగూడ జరుగును. మిల్లుపరిశ్రమ అభివృద్ధియైన ప్రతి ప్రదేశమునకు సభలో ప్రాతినిధ్య మెంపంగబడెను.

ఇండో-బర్మా ఒడంబడిక

భారతదేశమునకు అవమానకరము

కలకత్తా మహాసభవారి తీర్మానము

కలకత్తా, సెప్టెంబరు 8:—

ఇండో-బర్మా వలన ఒడంబడిక బర్మాలోని 10 లక్షల కంటె హెచ్చు భారతీయుల హక్కులకు, క్షేమమునకు తీరనిభంగముకలుగజేసినది అని కలకత్తాలో జరిగిన మహాసభయందు అధ్యక్షత వహించిన కలకత్తా కార్పొరేషను డిప్యూటీ మేయరు ఇన్ సహనీగారు ప్రకటించిరి. ఒడంబడికను ఖండించుటకు ఈ సభ ప్రత్యేకముగా జరిగెను. సభ కార్పొరేషను కౌన్సిలుహాలులో జరిగెను. సభలో వివిధమతములవారు 7, 8 మంది ఉపన్యసించిరి.

సభోద్దేశ్యములు

యుద్ధమునవలన వస్త్రములకు గిరాకి హెచ్చినది. ఈ గిరాకిని తొలగించుటకు మార్గము లాలోచించుట గతజులై మాసాంతమున జపాను దిగుమతులు ఆగిపోవుటవలన హెచ్చినధరలను తగ్గునట్లుచేయుట సభ యొక్క ముఖ్యోద్దేశ్యములై యుండును.

సప్లయి డిపార్టుమెంటుకు క్షేత్ర యారగు బట్టల ధరకును సాధారణ ప్రజల ఉపయోగమునకై తయారగు బట్టల ధరకును తేడా హెచ్చుచున్నది. ఈ విషయమును సభవారు క్షుణ్ణముగా వివరింతురని ఊహింపబడుచున్నది. ప్రభుత్వమువారు మిల్లులకు యుద్ధమునకై కావలసిన బట్టలకై ఆర్డరులు యిచ్చుటచేతను, జపానునుండి వచ్చు ఎగుమతులు తగ్గుటవలననను బట్టలధరలు చాల హెచ్చినవి. సప్లయి డిపార్టుమెంటువారు కొనసరుకులకు సరసమైనధరలు నిర్ణయించుపద్ధతిని ప్రభుత్వమువారు తెలుపవలెనని కోరబడుచున్నది సాధారణప్రజలకుపయోగమునకు తయారగు గుడ్డల ధరలవిషయముగూడ సభవారు విచారింతురని ఊహింపబడుచున్నది.

బొంబాయి రాష్ట్రమునకు ఈసభ చాల ముఖ్యమైనది. యుద్ధగిరాకి హెచ్చుచున్నదిగనుక యిదివరకుకంటె బొంబాయిమిల్లులు సప్లయి డిపార్టుమెంటుకు యెక్కువబట్టలు సప్లయి చేయవలెనని ప్రభుత్వమువారు కోరుదురనికూడ తలపబడుచున్నది. రాష్ట్రములో బట్టలను కొనుటకై ఒకసంస్థ నేర్పరుపవలెనని ఈ సందర్భమునబొంబాయి ప్రతినిధులు ప్రభుత్వమువారిని కోరవచ్చును.

గతమేమాసమున బొంబాయియందు జరిగిన సభయందు, వివిధ మిల్లులకును యుద్ధఆర్డరు పంచు విషయమై సప్లయి డిపార్టుమెంటుకు సలహా నిచ్చు కమిటీ నొకదాని నేర్పరుపవలెనని సూచింపబడెనని పాఠకులకు జ్ఞాపకముండును.

రాజప్రతినిధి కార్యవర్గము

సర్ ఫిరోజ్ ఖాన్‌నూనుగారు వచ్చుటకు ఆలస్యమగును

(ప్రత్యేకవిలేఖిని)

సిమ్లా, సెప్టెంబర్ 9:—

సర్ ఫిరోజ్ ఖాన్‌నూనుగారి సంకల్పములు విషయమై సిమ్లాలో అనేక వదంతులు ప్రబలియున్నవి. సర్ రాఘవేంద్రరావుగారు 10 రోజులలో భారతదేశమునకు తిరిగివచ్చుచున్నను సర్ ఫిరోజ్ ఖాను వచ్చుటకు ఆలస్యము కావచ్చునని తలపబడుచున్నది. ఆతని స్థానమునకు చాలమంది ఆశించుచుండుటచే, సర్ ఫిరోజ్ ఖాను నూనును వదలిపెట్టుటకు తాత్కాలికమగు ఏర్పాటేదో చేయవలయుండును. అదిగాక ముస్లిమ్‌లీగు వివాదచిల్లాటువరకు రావద్దని ఆయన మిత్రులు ఒత్తిడిచేయుచున్నట్లు కనబడుచున్నవి. ఈ సమయమున ఆయన ఉద్యోగమును స్వీకరించి ముస్లిమ్ లీగుపార్టీ నెదుర్కొనవలసి వచ్చుచో వివాదములు పెరుగుననియు, తనరాష్ట్రములో సర్ ఫిరోజ్ ఖాను నూనుగారి ప్రతిష్ఠకు భంగముకలుగుననియు తలంపబడుచున్నది. ముందు తన అభివృద్ధికి భంగము లేకుండ చూచుకొనవలసియున్నది గనుక ఉద్యోగాలను స్వీకరించుటా మానుట అనువిషయమును నిశ్చయించుట సులభముకాదు. సర్. ఫిరోజుకు అత్యాముఖ్యమైన లేబర్‌శాఖ నిచ్చినందుకును, రాకపోకలశాఖ నివ్వనందుకును సర్ ఫిరోజుఖాను మిత్రులు గనియుచున్నారు.

ఇదియిట్లుండ, బర్మా-ఇండియా ఒడంబడిక భారతశాసనసభలో నర్పకు వచ్చునప్పుడు విమర్శలకు ప్రత్యుత్తరమొసంగు భారమును ఆనీపై బెట్టుట ధర్మముకాదని తలంపబడుచున్నది. కావున ప్రభుత్వచర్యను సమర్థించుటకు బాజ్‌పాయ్‌గారుండవలెనని ప్రభుత్వమువారు కోరవచ్చునని తెలియుచున్నది.

ఏ కారణముచేతనైన సర్ ఫిరోజ్ ఖాను నూన్‌గారు వచ్చుట ఆలస్యమగునో సర్ బాజ్‌పాయిగారు లేబర్‌శాఖ సభ్యుడుగా గాని, మరేశాఖసభ్యుడుగా గాని ప్రభుత్వములో నుండవచ్చును.

వస్తువిక్రయం పన్ను

విదేశీ కంపెనీ ఏజంట్లు మినహాయింపబడిరి

మదరాసు, సెప్టెంబరు 9:—

మదరాసు విక్రయముల పన్ను (1939) విషయమున యీ రాష్ట్రములోని వాసముండని వ్యాపారస్థులు ఎటువంటివారిపై పన్ను విధించాలో నిర్ణయించుచు 15-3-41 తేదీన ప్రభుత్వంవారు ప్రకటించియుండిరి. అదివరకు పన్ను యివ్వని వారు కొందరిపై యీ పన్ను విధించుటకు వీలుయేర్పడినది. అట్టి ఏజెంటులవద్ద 1941-42 సంవత్సరమునకును, తరువాతి కాలమునకే పన్నుపనులు చేయవచ్చునుగాని 1939-40, 1940-41 సంవత్సరములకు పుచ్చుకోరాదని నిర్ణయించబడెను.

వ్యాపారసంస్థల ఏజెంట్లు కొందరు యీ పుత్తరువులు 1941 అక్టోబరు 1 వ తేదీనుండి అమలుజరిపినచో, విదేశీయులందలి తమ యజమానులకు వారి అనుమతిబడసి తమ ఉద్యోగం. సరతులు మార్చుకొందుమని తెలియజేసిరి. అందుచే 1-10-1941 తేదీవరకు వారి పద్దవసూలు చేయబడదని 29-3-41 తేదీన ప్రభుత్వంవారు మరల ప్రకటించిరి.

తరువాత వచ్చిన సన్నపములనుసరించి, యీ విదేశీకంపెనీల ఏజెంటులపై పన్ను విధించు విషయమంతా పునరాలోచింపబడుచున్నది. కావున అది నిశ్చయమగువరకై, 1942 ఏప్రిల్ 1వతేదీ వరకు 15-3-41 తేదీ ఉత్తరువు అమలు జరుగరాదని యిప్పుడు ప్రభుత్వంవారు ఉత్తరువు చేయుచున్నారు.

ఇటాలియను నూనెనావ ముంచబడెను

ఈ జియనుసముద్రములో బ్రిటిషుజలాంతర్గామిచర్య

లండను, సెప్టెంబరు 9:—

ఒక ఇటాలియను డిస్ట్రాయరు, కొన్ని ఇటాలియను విమానములరక్షణక్రిందనడచుచుండిన ఒక ఇటాలియను నూనెనావను గత శుక్రవారం ఈజియను సముద్రములో టర్కిషు ప్రాంతీయ భాగమువద్ద జలులపల ఒక బ్రిటిషు జలాంతర్గామి టార్పెడోచేసి, ముంచివేసినది. దానితోగూడ పరుసేనియను నావ బాల్చెక్‌లేపించుకొని సోమవారము నాడు సీరియంగా ఇస్తాంబూలు చేరినదని నేవల్ బ్రాంచి కాస్టింగు వ్యాఖ్యాత మార్టిన్ బ్రాంగ్విన్ సమ్మగంగా పట్చిన వార్తను అంకారానుండి రేడియోలో తెలిపెను.

వ్యాఖ్యలు-విమర్శలు

భారతదేశాన్ని పట్టి పీడించే సమస్యల్లో రాజకీయ పరాధీనతను మొదట పేర్కొనాలి. రెండవదగ జెప్పవచ్చేది దేశదారిద్ర్యం. మొదటిదానికి తీసిపోయ్యేదికాదు. దుస్సహమైన ఈ దారిద్ర్యబాధవల్లనే రాజకీయసమస్యకూడా ఇంతతీవ్రతరమైందని చెప్పవచ్చు. దేశంలో ఆర్థికస్థితిని అభివృద్ధిచేయటానికి రాజకీయపరాధీనతే అడుగడుగుక్కా అడ్డుతగులుతోంది. కాబట్టి, ఆత్మగౌరవకోసమే కాకుండా దేశదారిద్ర్యాన్ని అడిచివేయాలన్నా స్వాతంత్ర్యసిద్ధి అవసరం.

* * *

కాని, రాజకీయ స్వాతంత్ర్యం సమకూరేలోపుగా దుర్భరమైన ప్రజల గ్రాసదారిద్ర్యాన్ని పోగొట్టటానికి చేయవలసిన, చేయదగిన పనులు లేకపోలేదు. సైశాల్యంలో భారతదేశం రష్యాను మినహాయించగా మిగిలిన యూరపు ఖండానికి సరితూగ గలిగివున్నా, ప్రపంచపు మొత్తపు జనాభాలో ఐదవభాగం హిందూదేశంలోనే నివాసం స్థిరమైనా, అనేక విషయాలలో పర్వతాలతో దేశం సాటివంతమైనా దరిద్రదేవతకు తావులం కావటానికి హేతువేమిటి?

* * *

ప్రస్తుతప్రపంచంలో అత్యంత భాగ్యవంతమైన దేశాలన్నీ ఆ స్థితికిరావటానికి ముఖ్యంగా ఆయాదేశాల్లోప్రబలిన పరిశ్రమలే కారణం. ప్రపంచంలోకల్లా ధనాఢ్యమైన దేశంగా చెప్పదగిన అమెరికా సంయుక్తరాష్ట్రాల్లో పరిశ్రమలమీద సగటు ఆదాయం రు 1300/-. బ్రిటనులో రు 463 లు. భారతదేశంసంగతి చెప్పనుంటారా? పదిన్నీ రెండు = పన్నెండు రూపాయలు.

* * *

పెద్దపరిశ్రమలు పుష్కలించి గృహపరిశ్రమలమీద ఎక్కువగా ఆధారపడటమే సాంస్కృతికంతిరంగాలోచేసే ఈశీఘ్రస్థితికి కారణమని సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు చెబుతున్నారు. దేశాదాయాన్ని పెంచే మార్గమే ప్రస్తుతకర్తవ్యం. భారతదేశాన్ని పారిశ్రామిక దేశంగా చేయటమే అందుకు మార్గం.

సర్ విశ్వేశ్వరయ్యగారి అభిప్రాయాలతో ఏకీభవించనివారు దేశంలో కొందరుండవచ్చు. పారిశ్రామికోత్పత్తివల్ల కేంద్రీకరణం ఏర్పడితీరుతుందనీ కేంద్రీకరణానికి నియంతృత్వానికీ దగ్గిరచుట్టరికమనీ, నియంతృత్వంవల్ల కలిగే అనర్థాలు మనం కండ్లారా చూస్తూనే వున్నామనీ వాదించే వారూ లేకపోలేదు.

* * *

యూరపుఖండంలోనూ సంబంధం లేంచుకుంటేనే తప్ప యంత్రయుగంగా చెప్పబడే ఈ యిరవైయో శతాబ్దపు నాగరకప్రభావం నుంచి భారతభర్గం తప్పుకుండే మార్గమేదో వీరు చెప్పటంలేదు. అధిక పారిశ్రామికోత్పత్తికీ నియంతృత్వ పరిపాలనకీ ముడిపెట్టవలసినంత అవసరం లేదు. అమెరికాలో ప్రజాస్వామ్య పరిపాలన అమలులో లేదా?

* * *

ఐనప్పటికీ హిందూదేశానికి ప్రస్తుతం అత్యవసరమైందీ, సర్ విశ్వేశ్వరయ్య ప్రభృతులు కోరేదీ గృహపరిశ్రమలే తేనీ సంపూర్ణ పారిశ్రామిక విధానం కాదు. పరిశ్రమలను బలపరచుకున్న పాశ్చాత్యదేశాలకు న్నూ, పురాతన పద్ధతుల మీద ఆధారపడిన కేవల వ్యవసాయ దేశమైన భారతదేశానికిన్నీ వుండే అసమానత్వాన్ని కొంతవరకైనా తొలగించాలనే వారివుద్దేశం. మానవుడి భౌతికకాంక్షలు నశించనంతవరకూ, కాత్రపరిశోధన అంతరించనంతవరకూ యంత్రపరిశ్రమలు యుక్తోచితంగా జరుగుతూనే వుంటుంది. యంత్రనిర్మాణమే కూడదనటం కన్నా, దాని కొకపరిమితిని యేర్పరిచి, దానివల్ల కలిగే వస్తుసంపద సక్రమవినియోగం చెందేట్టు చూడటం లేస్స.

* * *

బెంగాలు కొన్నిచోటులో ఆమోదించబడిన పాకిస్థాన్ తీర్మానం సడీ, చప్పుడూ లేకుండా జరిగిపోవటానికి హేతువేమిటో మని ఎంత శోధించినా అంతు చిక్కలేదు. పాకిస్థాన్ విధానాన్ని సమర్థించి భవిష్యద్భారత రాజ్యాంగం ఏర్పడాలని బెంగాలు కొన్నిచోటులో తీర్మానం ఆమోదించబడ్డదనిమాత్రమే అసోసియేటెడు ప్రెస్సువార్త. తక్కిన వివరాలేమీ ఆవార్తా సంఘంవారివ్వలేదు.

* * *

కలకత్తాపత్రికలు చూస్తే ఈ తీర్మానం సభలో ఏవిధంగా ఆమోదించబడ్డదో దోస్తకమైంది. బెంగాలు కొయిలిషన్ పార్టీకి చెందిన నూర్ మహమ్మద్ గారను సభ్యులు చర్చిల్ - రూజువెల్టు సంయుక్తప్రకటనకై పర్చిలు మంత్రిని అభినందిస్తూ పైప్రకటనను అనుసరించి భారతదేశంయొక్క విశిష్టపరిస్థితుల కనుగుణంగా, సర్వస్వతంత్రమైనపరిపాలనను స్థాపించుకోటానికి యుద్ధానంతరం భారతదేశానికి హక్కుకలదని నర్చిల్ మంత్రిని ప్రకటించవలసిందిగా కోరుతూ కాన్సిలులో ఒక తీర్మానం ప్రవేశపెట్టారట.

* * *

అంతవరకూ తీర్మానంలో ఆక్షేపించదగినదాన్నేమీ లేదు. కాని, అంతలోనే మాల్వీ అబుల్ క్వాసెం అనే మరొక సభ్యుడికి పాకిస్థాన్ గ్రహంపొనిచింది. ముస్లిములను ప్రత్యేక జాతిగా పరిగణించవలెననీ, అవిధంగా వారికి సంక్రమించవలసిన హక్కులన్నీ వారికి చెందజెయ్యవలెననీ, లాహోరు పాకిస్థాన్ తీర్మానప్రకారం భారతరాజ్యాంగ నిర్మాణం జరగవలెననీ ఒక సవరణను ఉపపాదించారు.

* * *

ఈ సవరణ ప్రవేశపెట్టడంతోటే ఇద్దరు తప్ప తక్కిన హిందూసభ్యులంతా సభలో నించి వెళ్లిపోయ్యారు. యూరోపియను సభ్యులలో ఒక్కరుమాత్రమే సభలో వుండిరట. తక్కిన సభాసదులందరూ ముస్లిములే. ఇకనేం, సవరణ సవర బంగారంలా వెళ్లిపోయింది. దొడ్డిదారిని ప్రవేశించిన ఈతీర్మానానికి ఎంత విలువ యివ్వాలో ప్రభుత్వంవారుగాని, ప్రజలుగాని గ్రహించకపోరు. ఐనప్పటికీ ఈ తీర్మానానికి ప్రతికూలవారులు తమ ప్రాతికూల్యాన్ని బహిరంగంగా సభలోవుండి తెలియజేయటం కూడదేమో?

బెర్లినుపై బ్రహ్మాండమగు బ్రిటిషు విమానదాడి

పెద్ద చిచ్చుబాంబుల ప్రయోగము

పట్టణమంతయు బీభత్సమయ్యెను

వందలకొలది విమానములు పాల్గొనుట

లండను, సెప్టెంబరు 8:—

8 రాత్రులలో నాల్గవ సారి నిన్న రాత్రి (ఆదివారము) బర్లినుపై బ్రిటిషు విమానదాడి జరిగెను. ఈ వారములో బ్రిటిషు విమానము లునగరముపైకి బోవుట కది రెండవ సారి. రాత్రి పిండారబోసినట్లు వెన్నెలకాయు చుండగా చాల దాడులు గావింపబడెను. కీలు, బోలోనులలో వ్యాపించిన మంటలు చాల గంటలవరకు ఆంగ్ల తీరమున నున్నవారికి కనబడెను. బర్లినుపై జరిగెన యితర రెండు దాడులు గత బుధవారము నాడు, గురువారము నాడు రష్యావిమానముల చే గావింపబడి యుండెను. ఆదాడులలో 30 మంది మరణించిరనియు, 72 మంది గాయపడిరనియు నాజీలు అంగీకరించి యుండిరి. బర్లినుపై గత బ్రిటిష్ విమానదాడి మంగళవారము నాడు జరిగియుండెను. అప్పుడు చాలా బరువుపాటి బ్రిటిష్ విమానములు, మాంచెస్టరులు, స్టర్లింగులు, హాలిఫాక్సులు అను పేర్లు గలవి, బర్లినుపై బాంబులువేసి చాల గొప్పప్రేలుళ్లకు కారణభూతమయ్యెను పారిశ్రామిక భవనములకు దెబ్బతగిలెను. నగర మధ్యభాగమున పెద్దమంటలు లేచెను. బర్లిను లో యింతసంచలనమెప్పుడునుకలిగియుండలేదని బర్లినులో నివసించుచున్న అమెరికా విదేశీయులు చెప్పిరి.

బోలోనులో కలిగిన రెండు మంటలు చాల గంటలవరకు కనబడుచుండెను. వేకువజామున చీకటిలో నింకను మంటలు మండుచునే యున్నవి. బోలోను నీటిదరిని అనేక మంటలు లేచినట్లు ఆంగ్ల తీరమునుండి చూచుచుండినవారు చెప్పిరి. ఇతర మంటల కంటె ఒకమంట చాలగొప్పదిగా నుండెను. ఇతరమంటలు చల్లారిపోయిన తరువాత గూడ అది ఆరిపోక మండుచునే యుండెను. అర్ధరాత్రికి కొంతేముముందు మొదట లేచిన మంటకు కొంతదూరము తూర్పుగా రెండవమంటలేచెను. మొదటిమంట తిరిగి పెద్దదై భయానకముగా ప్రజ్వలించి కెంటు తీరమననున్నవారికి సైతము స్పష్టముగా కనబడెను. బోలోనుపట్టణముపై చుట్టుకొనుచున్న నల్లపొగ మంటలకాంతిచే ప్రకాశవంతమయ్యెను.

లండను, సెప్టెంబరు, 8:—

నిన్నరాత్రి బ్రిటిషు విమానదాడులలో విస్తారమైన నష్టము శత్రువుకు కలిగించబడినదని ఇవాళ మధ్యాహ్నము విమానమంత్రి వర్గంవారు ఇట్లు ప్రకటించిరి:—

"నిన్నరాత్రి బ్రిటిషువిమానములు జర్మనీలోని బర్లిను, కీల్ మొదలగుప్రదేశములపైనను, బలోనులోని డాకులపైనను దాడులు జరిపినవి. బర్లినుపై దాడిని మంచివెన్నెలలో అతిబలిష్టమైనదళము సాగించినది. చాలా పెద్దపేలుడు, చిచ్చుబాంబులు వేయబడినవి దాడి రెండుగంటలసేపు జరిగినది. ఆనగరంలో అనేక పెద్దమంటలు లేచినవి. కీల్‌లోని నౌకాశాలలు, బలోనులోని డాకులపైన గూడా అమితంగా బాంబులు వేయబడినవి. ఈ చర్యలలో నాలుగు శత్రుపోరాటవిమానములను మన బాంబర్లు నాశనమొనర్చినవి 20 బ్రిటిషుబాంబర్లు కనబడుటలేదు. రాత్రి పోరాటవిమానములు ఆక్రమితరాజ్యంలోని అనేక విమానాశ్రయములపై దెబ్బతీసినవి. వీటిలో ఒక విమానము కనబడుటలేదు.

బర్లినుపై దాడి

నిన్నరాత్రి బర్లినుపై జరిగినపెద్దదాడిలో మొదటి బాంబు నడిరాత్రికి ముందుచేరింది. వేకువన ఆఖరు బాంబు అక్కడినుండి వచ్చివేసింది. అంతవరకు దాడి జరుగుచునేయుండెను. వెన్నెలలో నగరం స్పష్టంగా కనబడుచుండెను. త్వరలో మంటలు లేచినవి, ఒకపెద్దమంట నగరమధ్యమునలేచి, బాంబర్లకు గుర్తుగా నుండెను. ఒకపెద్ద రైలుస్టేషను చుట్టూ అనేకబాంబులు బాగా తగిలినవి. శోధనదీపములను అమితంగా శత్రువు ఉపయోగించెను. అని ఒక సార్జెంటు తెలిపెను. ఒకశత్రు పోరాట విమానమును కూల్చినసంగతిని మరొక గన్నర్ తెలిపెను. బర్లినుపై అయిదు రాత్రులక్రింద జరిగినదాడినే తీవ్రమైనదని జర్మనులు అంగీకరించిరి. నిన్నరాత్రి అంతకు నాలుగింతలు ఎక్కువగా బ్రిటిషుబాంబర్లు వెళ్లినవి. ఇవి ఎన్నుకొని పోయిన బాంబుల బరువుకూడ చాలా ఎక్కువగానుండెను.

51-వ దాడి

ఆదివారం రాత్రి బర్లినుపై జరిగినది 51 వ దాడి. ఇప్పటికి జరిపినవన్నిటికంటె అతి తీవ్రమైనదాడి. అతి జయప్రదంగా జరిగినది. ఎక్కువగా విమానములు వెళ్లుటేగాక, ప్రతినికూడ పూర్వంకంటె ఎక్కువ బాంబులను తీసుకొనిపెళ్లెను. లండనుపై మెరుపుయుద్ధమును జర్మనువిమానములు గత సంవత్సరము ప్రారంభించి నిన్నటికి ఒక సంవత్సరమైనది. ఆ దినవార్షికమున బర్లినుపై ఈ దాడి జరిగిందిలండనుపై జర్మనుదాడులలో తీవ్రమైన వాటితో ఇది పోల్పదగియుండెను. బర్లిను అనేక ముఖ్య పరిశ్రమలకు స్థానమేగాకుండ, జర్మను రైలుమార్గములకు కూడ లిగా నున్నది. రష్యాకు సాగ్యమైనంత ఎక్కువ సహాయం చేయుటకు ఇది జరిగిందనవచ్చును. ఈ శీతకాలములో జరుగబోవు దాడులకు ఇది రుచిచూపించును. ఈ దాడిలో పాతకొత్త బాంబర్లు కూడ వాడబడినవి. అని రాయిటరు విమానవిలేఖరి వ్రాయుచున్నాడు.

దాడి వివరములగురించి అనేకమంది విమానసిబ్బంది ఇచ్చినవర్ణనలను విమానమంత్రి వార్తాసంఘమువాగు ప్రకటించిరి. నగరమధ్యమున బాంబులుపడి, మంటలులేచి వెన్నెలలో మంటలవల్ల బర్లిను వీధులు సందులు గొందులు అన్నీ బాగా కనిపించిన వని ఒక పైలటు తెలిపెను. మంటల వెలుతురువల్ల పెద్దభవనములను గుర్తింప వీలయింది. వీధులలో బండ్లుకూడ కనిపించిన వని ఒక గన్నరు తెలిపెను. ఒక శత్రుపోరాట విమానము ఒక బ్రిటిషు బాంబరుతో పోరాడి, దెబ్బతిని, క్రిందపడి పేలిపోవుటను చూచినసంగతి ఒకరియర్ గన్నరు తెలిపెను. రష్యనులుకూడ ఆ రాత్రి దాడివచ్చిరాయని అనేకమంది నైమానికులను అడిగిరి. వారు వచ్చియుంటే బాగుండేది అని అన్నారు. తూర్పునుండి బర్లినుండి నేను వచ్చుటవల్ల బహుశా రష్యానుండి వచ్చితి నని జర్మనులు అనుకొనియుండవచ్చును. కాని బర్లిను తిన్నదెబ్బవల్ల రెండు విమానదళములు దాడి జరుపుచున్నవని జర్మనులు అనుకొనడానికి వీలయిందని ఒక పైలటు చెప్పెను. అలెగ్జాండరు ప్లాట్జు దగ్గర బ్రహ్మాండమైన మంటలేగింది. దానినుండి పొగతూర్పుకు అనేకమైళ్లు వ్యాపించినది. భవనములకు, ఫాక్టరీలకు, గిడ్డంగులకు, రైల్వేశాలలకు బాంబులు తగిలినవి. 50 చిన్న మంటలు చూచినట్లు ఒక విమానసిబ్బంది తెలిపిరి. బర్లిను వదలిన 25 నిమిషాలవరకు మూడు పెద్దమంటలు కనబడుచుండెననిన్నీ, తర్వాత మేఘాలవల్లనే అవి కనబడకుండెనని మరొకరు తెలిపిరి. పరిశ్రమలు ఉండుచోట్ల నగర మధ్యమున కూడ మంటలు రేగినవి. బర్లిను నగర రక్షణలు బాగానే ఉండినను, అనేక శోధనదీపములు పనిచేసినను, అనేక పోరాటవిమానములు ఎదిరించినను, బ్రిటిషువిమానదాడి జయప్రదంగా జరిగింది.

ఇతరచోట్లపై దాడి

ఆదివారం రాత్రి బ్రిటిషు రాత్రిపోరాట విమానములు తూర్పునమోలెండు మొదలు దక్షిణమున బ్రిటానీవరకునున్న శత్రువిమానాశ్రయములపై దాడిజరిపినవి. ఒక జర్మను బాంబరు లేచుచుండగ తగులబెట్టబడెను. బ్రిటానీలో ఒక విమానాశ్రయమున పోలు సైమానికులు మంటలుకలిగించిరి. ఆచివిల్‌లోను, ఇంకొకచోటను ఉన్న విమానాశ్రయములు కూడ తగులబడినవి.

జర్మను ఫ్లాక్‌నావ నాశనమొనర్పబడెను

ఇవాళ (సోమవారం) ఆస్టెండు ప్రాంతమున ఒక జర్మను ఫ్లాక్‌నావను బ్రిటిషు స్పిట్‌ఫైరువిమానమొకటి ఫిరంగులు, మరఫిరంగులు, ప్రయోగించి నాశనమొనర్చినది. మూడు ఫ్లాక్‌నావలనుచూచి ఒకదానిని పైలటు నాశనమొనర్పగలిగెను.

ఇవాళఉదయం నార్వే కోస్తాప్రాంతమున మూడు బ్రిటిషు నాల్గుఇంజన్‌ల విమానములు ఎగిరినవి. చాలాఎత్తునుండి బాంబులువేసినవి. జర్మన్ అధికార వార్తా సంఘం తెలిపిన వార్తను జర్మన్ నైట్‌లైన్ ప్రసారించినది.

శత్రునావ నాశనము

సోమవారం ఉదయం ఒక బ్రిటిషుపోరాటవిమానము బెల్జియంకోస్తాప్రాంతమునుండిన ఒక శత్రు విమానాన్ని నావపై దెబ్బతీసినది. ఆనావ చాలాపాడై తర్వాత పేలిపోయినదని విమానమంత్రివర్గంవారు తెలిపిరి. ఇవాళ మధ్యాహ్నం కోస్తావర్గమునకు వెందిన బ్లెన్‌హీం బాంబర్లు పోరాట విమాన రక్షణక్రింద వెళ్లినవి. వాటిలో అనేక చిన్ననావలపై దెబ్బతీసినవి. ఒకనావకు బాంబు తగిలినది. మరొకటి పాడయినది. ఇవాళ పరిశీలనకు చాలాదూరం వెళ్లిన ఆకాశ దుర్గ విమానములలో రెండు తిరిగి రాలేదు".

బ్రిటిషునిమాన బలాధిక్యత

బర్లినుపై భీషణమగు దాడులే నిదర్శనము

జర్మనుల నిస్సహాయస్థితి బ్రిటిషుపత్రికల వ్యాఖ్యలు

లండను, సెప్టెంబరు 9:—

మాంచెస్టరు గార్డియను పత్రిక ఆదివారం నాడు బర్లినుపై జరిగిన బ్రహ్మాండమగు దాడిని గురించి సంపాదకీయములో ఇట్లువ్రాసినది:-

"జర్మనీ రష్యామీద యుద్ధము ప్రకటించినప్పటినుండియు బ్రిటిషు విమానములు జర్మనీ నగరములపై కురిపించుచున్న బాంబులవర్షమును గురించి ఏమి చెప్పవలెనో జర్మను ప్రచారశాఖామాత్యులనగోబెల్సుగారికి పాలుపోలేదు. రష్యాకు సహాయముచేయుటకు బ్రిటిషువారు చేయుచున్న అల్పప్రయత్నమనియు, బ్రిటిషుప్రజలను సంతృప్తిపరచుటకు బ్రిటిషుప్రభుత్వము చేయుచున్న ప్రదర్శనమనియు రేడియోద్వారా అపహాస్యము తెలిపిరి.

చాలా బ్రిటిషువిమానములు పోవుచున్నవి

కాని జర్మనీపై దాడివెడలుచున్న బ్రిటిషు విమానములసంఖ్య చాలా కొద్దియని మాత్రము తెలుపుటకు ఇంతవరకు గోబెల్సు గారుగూడ సాహసించలేదు. యూరోపు పశ్చిమభాగములో జర్మను విమాన బలమె అధికముగానున్నదని మాత్రము వారు చెప్పిరి.

న్యూసు క్రానికల్ వ్యాఖ్యానము:—

"జర్మను విమానబలాధిక్యతవల్ల బ్రిటిషువారు పడుచుండిన కడుగండ్లు తీరిపోయినవి. వెనుక జర్మను విమానములు బ్రిటనుపై దాడి సలుపుచుండెను. ఇప్పుడు బ్రిటిషువిమానములు జర్మనీపై దెబ్బ తీయుచున్నవి. ఈ ఆధిక్యతను బ్రిటిషువారు నిలువబెట్టుకొనగలరు.

జర్మను ప్రజలు ధైర్యముగా మెలగవలెననియు బాంబుల తాకిడికి వెరువరాదనియు జర్మను అధికారులు హెచ్చరించిరి. జర్మనులకిప్పుడున్న ధైర్యము బ్రిటిషువారి బాంబుల తాకిడిని భరించుటపు చాలదు."

బర్లిన్, సెప్టెంబరు 9:—

"సోమవారంరాత్రి బ్రిటిషు విమానములు జర్మనీ పశ్చిమభాగములోను కేంద్రభాగములోను బాంబులువేసెను. ముఖ్యముగా కస్సెల్ ప్రదేశములో ఎక్కువగా బాంబులుపడెను"టని జర్మన్ ప్రకటనలో కలదు.

దూర ప్రాచ్యము

(౦)

బ్రిటిష్ యుద్ధప్రయత్నము

హైకమిషనరు నేర్పరుచు ఆలోచన

జపాను-బ్రిటెను సంబంధములను గూర్చి డఫ్‌కూపర్ అభిప్రాయము

మనిలా, సెప్టెంబరు 9:—

చాల అనుకూలమైన సమయమున ముందుకు వెళ్లదలచియుండినచో జపాను ఒక సంవత్సరముక్రిందనే అట్లు చేసియుండెడిది అని సింగపూరు వెళ్లుచు యిచ్చటికి వచ్చిన బ్రిటిషుమంత్రి డఫ్‌కూపర్ గారు చెప్పిరి. నేడు మనము అన్నివిధముల అప్పటికంటె బలమైన స్థితిలోనున్నాము అని ఆయన చెప్పెను.

బ్రిటిషు యుద్ధప్రయత్నమును సమన్వయము చేయుటకు దూరప్రాచ్యమునందొక హైకమిషనరునుగాని, మరియొక అధికారినిగాని నియమించుటకు వీలుకలదేమో విచారించుట తన ఉద్దేశ్యమని ఆయన చెప్పెను. ఇట్టి ఉద్యోగి కెయిరోలో నొకడుండెను. అట్టివానిని దూరప్రాచ్యములో గూడ నియమింపవీలగునేమో తాను విచారించుచుండెను. ఇట్టి సంస్థ యేర్పడుచో దాని ముఖ్యస్థానము సింగపూరులో నుండును అని ఆయన చెప్పెను.

డఫ్‌కూపరుగారు సింగపూరు, బర్మా, నెదర్లాండ్సు, ఈస్టిండీసు, ఆస్ట్రేలియా, బహుశః హాంకాంగు వెళ్లెదరు. ఆయన చీనావెళ్లడు. ఆస్ట్రేలియానుండి లండను తిరిగి వెళ్లును.

బ్రిటెనుకును, జపానుకును తిరిగి సఖ్యభావమేర్పడునా యని యడుగగా ఆయన ప్రత్యుత్తర మొసంగలేదు. కాని ముందడుగు వేయుటలో జపాను చాల జాగ్రత్తగా నుండెనని ఆయనచెప్పెను. ఇండో-చీనా ఆక్రమణ విషయమై బ్రిటెను, అమెరికాలు గైకొన్నచర్యయు, తాయ్‌లాండు పైపు వెళ్లుచో బ్రిటెనుకు చాల కోపమువచ్చునని బ్రిటెను గావించిన ప్రకటనలును జపానుకు బెరుకుకలిగించెనని ఆయన చెప్పెను.

జర్మనీపై బ్రిటిష్ దాడులు

లండను, సెప్టెంబరు 9:—

గత రాత్రి బ్రిటిషు విమానములు జర్మనీ పశ్చిమభాగము మీదికి వెళ్లి బాంబులు వేసెను.

ఇరానుకు ఆంగ్లో-సోవియటు తాఖీదు

"జర్మను వాస్తవ్యులను వెడలగొట్టవలెను లేదా నిర్బంధించవలెను"

ఇరాను మంత్రివర్గం ఆలోచన

నాజీలు తప్పించుకొనుయత్నం మానుట

లండను, సెప్టెంబరు 8:—

ఇరానులోఇంకాఉన్న నాజీలు, ఇతర సంచార తంత్రజ్ఞుల గురించి టెహరానులోని బ్రిటిషు సోవియటు ప్రతినిధులు ఇరాన్ ప్రభుత్వమునకు మరొకసారి గతవారాంతమున తెలిపిరని రాయిటరు రాజ్యతంత్ర విలేఖరి తెలుపుచున్నాడు. ఇది నోటిమాటగా జరిగినదో లేక వ్రాతిమూలకంగా జరిగినదో తెలియదు. కాని గట్టిగానే చెప్పిరని అనుకొంటున్నారు. ఈవిషయమై ఇక ఆలస్యంగాని, సాకులనుగాని బ్రిటిషు, సోవియటు అధికారులు ఒప్పుకొనరు.

నిర్బంధించవలెను లేదా తరిమివేయవలెను

ఇరానుప్రభుత్వమునకు ఇచ్చిన ఆకస్మికపత్రోటుకు ఏ నిమిషమునైనా జవాబు రావచ్చునని రాయిటరుకు తెలియుచున్నది.

బ్రిటిషు ప్రభుత్వపు రెండోలేఖ ఇరానులోని జర్మనులను, ఇతర ఆక్సిసుజాతీయుల గురించినది. వారిని తరిమివేయవలెను, లేదా నిర్బంధమున నుంచవలెనని ఆలేఖ కోరుచున్నది. టెహరానులోని జర్మను రాయబార భవిష్యత్తును గురించికూడ ఆలేఖ ప్రస్తావించినదని తెలుస్తున్నది.

ముందుపంపిన లేఖకు అనుబంధంగా పంపిన రెండోనోటు గతశుక్రవారం పంపబడెను. 24 ఘంటలలో జవాబు రాగలదని అనుకొంటున్నారు.

ఇరాను ప్రభుత్వము ఆలోచించుచున్నది

టెహరాను, సెప్టెంబరు 8:—

ఆంగ్లో-రష్యనులేఖ గురించి ఇరాను మంత్రివర్గం ఆలోచించుచున్నది. ఇవాళ పార్లమెంటు మామూలు సమావేశం కొంతసేపు జరిగింది. ఎక్కువప్రాముఖ్యం లేనివిషయములు చర్చింపబడినవి. మంగళవారం నాడు మరొక సమావేశం జరుగును.

జర్మనులు తప్పించుకొనుయత్నం మానుట

కొండలలోనికి పారిపోయిన ఇద్దరు జర్మనులను "జర్మనుసైన్యం అనుకొన్నవిధముగా కాకపసుద్వారా వచ్చువరకు నిలబడియుండవలెనని" జర్మనురాయబారము తెలిపినది. అన్ని మార్గములు బందు అయినందున జర్మనులు తిరిగి టెహరానుకు చేరియున్నారు. తప్పించుకొని పారిపోయే యత్నం మానుకొన్నారు.

రష్యనుసేనల వ్యాప్తి

లండను, సెప్టంబరు 8:—

ఇరాను-ఆఫ్ఘనిస్థాన సరిహద్దుదగ్గర టర్బట్ షేక్ జామినుండి, టర్బట్ హైదరీద్వారా పారూడువరకు, అక్కడినుండి కాజ్వినువరకు, అక్కడినుండి యుర్మియా వరకు వ్యాపించు చేయిమైళ్ల పొడుగు గీటుమీద సోవియటు సేనలు తమగమనమును ఆపివనని తెలుస్తున్నది.

ఇరాకు సరిహద్దు దగ్గర యుర్మియా సరస్సుకు పడమట నున్న యష్మీజేదగ్గర ఒక చిన్న బ్రిటిషు సైనికదళము రష్యనులను కలుసుకొన్నదని తెలిసినది.

జర్మనీ-అమెరికా తగాదా

జపాను తటస్థముగా నుండుసూచన

అమెరికను యుద్ధనావలకు క్రొత్త ఉత్తరువు?

జర్మను జలాంతర్గాములు కనబడగానే ముంచుటకు

టోకియో, సెప్టెంబరు 8:—

గ్రీరు ఉదంతము మూలముగా జర్మనీకి అమెరికా సంయుక్త రాష్ట్రములకు ఏర్పడిన తగాదా ఆ రెండు దేశములకు మధ్య యుద్ధమునకు దారితీయునని జపానుపత్రిక లభిప్రాయపడుచున్నవి. జపాను తటస్థముగా నుండునట్లు అవి సూచించుచున్నవి. జపాను జర్మనీతో కలసి అమెరికా సంయుక్త రాష్ట్రములతో యుద్ధముచేయు నవకాశము లేనట్లే అవి వ్రాసినవి.

జపాను ప్రభుత్వ విదేశాంగ కార్యాలయమువారు నడుపుచున్న జపానుపైస్సు పత్రికయొక్క సంపాదకీయము:—

"జర్మను జలాంతర్గామికిని అమెరికా సంయుక్త రాష్ట్రముల డిస్ట్రాయరగు గ్రీరుకును పోరాటము జరిగినప్పటినుండి ఆ రెండు దేశములకు పైమమ్యములు హెచ్చుచున్నవి. అట్లాంటిక్ సముద్రములో కొంతభాగమును జర్మనీ తన ముట్టడిక్రింద నున్న భాగముగా ప్రకటించినది. ఆ ప్రదేశములో ప్రవేశించు అమెరికను నావలను జర్మను లటకాయింతురని గ్రీరు ఉదంతం మూలంగా విశదమైనది. ఇకముందు ఇట్టి సంఘటనలు మరికొన్ని తటస్థింపవచ్చును. చివరకు అమెరికాసంయుక్త రాష్ట్రములకు జర్మనీకి యుద్ధము సంభవించును."

కోపమిక్ షిన్బూం అను జపాను పత్రిక యిట్లు వ్రాసినది:—

"జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రముల మధ్యనున్న సంబంధ మెట్లు మారినను ఎట్టి కలహములు సంప్రాప్తమైనను, జపాను శాంతిపద్ధతినే అవలంబించును. జర్మనీ ఇటలీ జపానులు వెనుక చేసికొన్న ఒడంబడిక ప్రకారము జర్మనీ అమెరికా సంయుక్త రాష్ట్రములతో యుద్ధములోచిక్కుకొనుచో జపాను సహాయము చేయవలెనా అను సంగతి మున్ముందు ఏర్పడగల పరిస్థితులనుబట్టి నిర్ణయించవలసియుండును."

ఈవ్యాఖ్యానములనుబట్టి చూడగా, జర్మను పక్షమున జపానుతో డుదూకుటకు సిద్ధముగా లేదని విశదమగుచున్నది.

జర్మను పత్రికల ఆగ్రహము

బర్లిను, సెప్టెంబరు 8:—

జర్మను పత్రికలు రూజ్‌వెల్టుగారిని తిట్టిపోయుచున్నవి.

"గ్రీరు సంఘటనమువంటి సంఘటనములను ఏర్పాటుచేసి రక్తము ఉడుకెక్కించిన గాని అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రజలు తమ దేశము యుద్ధములో దిగుటకు సమ్మతించరని గ్రహించి రూజ్‌వెల్టుగారును వారి సలహాదారులును అట్టి సన్నివేశములను తెచ్చిపెట్టుచున్నారు. గ్రీరుపైన జర్మను జలాంతర్గామియే ముందు ప్రేల్చెనని అబద్ధమాడుచున్నారు" అని బోర్సెన్ జీటంగు వ్రాసినది.

"తనదారిని తాను బోవుచున్న జలాంతర్గామిపై గ్రీరు దాడిసలుపునట్లు చేసినది రూజ్‌వెల్టుగారే. ఇది జర్మనీకి తమ దేశమునకును యుద్ధము తెచ్చిపెట్టుటకు వారు పన్నిన తంత్రాంగము" అని న్యూషి అల్గీజి మెయనీ జీటంగు పత్రిక ఆరోపించెను.

అమెరికను యుద్ధనావలకు క్రొత్త ఉత్తరువు?

వాషింగ్టను, సెప్టెంబరు 8:—

రూజ్‌వెల్టుగారి ఉపన్యాసము గురువారం వరకు వాయిదా వేయుటకు తగిన కారణముండుననియు, ఉపన్యాసములో క్రొత్త సంగతులను చెప్పియుండురనియు, ఉపన్యాసము చాలా ఘాటుగా నుండునని యు అనుకొనుచున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రముల ప్రముఖ పత్రిక యగు న్యూయార్కు టైమ్సుపత్రిక యిట్లు తెలుపుచున్నది:—

"జర్మను జలాంతర్గాములు కనబడగానే అమెరికా సంయుక్త రాష్ట్రముల యుద్ధనావ వాటిమీద నుండు ప్రేల్చును అని రూజ్‌వెల్టుగారు గురువారము నాడు స్పష్టముగా ప్రకటింతురు."

అమెరికా అభిప్రాయము

వాషింగ్టను, లండను 8:—

"అమెరికా సంయుక్తరాష్ట్రములతో తాను యుద్ధము పెట్టుకొన్నగాని ఆ దేశముపై జపాను యుద్ధము ప్రకటించుటకు సాహసించదనియు, యుద్ధము ప్రకటించినగాని న్లాకివోస్టాకుద్వారా అమెరికా సంయుక్త రాష్ట్రములు రష్యాకు యుద్ధసామగ్రిని సంపకుండ అరికట్టుటకు ఉత్సాహము తెంపు జపానుకు కలుగదనియు జర్మనీ తలచినది.

స్పిట్జ్‌బర్గెను దీవిని బ్రిటిషుసేన లాక్రమించుట

రష్యాకు సప్లయిలుపంపుటకు క్రొత్తమార్గము

బ్రిటిషుపత్రికలు ప్రాముఖ్యమును వివరించుట

జర్మనీ ఇచ్చటగల బొగ్గునిలువలను రష్యాయుద్ధములో ఉపయోగించుట కిక వీలులేదు

లండను, సెప్టెంబరు 9:—

ఆర్కటిక్ సముద్రములో ఉత్తరధ్రువమునకు 750 మైళ్ళదూరమున నున్న స్పిట్జ్‌బర్గెనుదీవిని బ్రిటిషుసేనలును, కనడాసేనలును, లండనులోనున్న నార్వేప్రభుత్వమునకు సంబంధించిన సేనలును ఆక్రమించెను. ఇచ్చట బ్రహ్మాండమైన బొగ్గుగనులున్నవి. జర్మనీ ఆ బొగ్గును రష్యాయుద్ధములో ఉపయోగించుట కిక వీలుండదు.

పర్షియాద్వారా రష్యా దక్షిణభాగమునకు బ్రిటను ఆయుధములను ఇతర సప్లయిలను పంపుచున్నది. స్పిట్జ్‌బర్గెను దీవినుండి రష్యా ఉత్తరభాగమునకు సప్లయిలు పంపుటకు వీలుండును.

స్వాల్బార్డును స్వాధీనపరచుకొనుట

లండను, సెప్టెంబరు 9:—

స్పిట్జ్‌బర్గను దీవిలో దిగిన మిత్రమండలి సేనలు స్వాల్బార్డు వైస్పిట్జ్‌బర్గెనులను గూడ వశపరచుకొన్నవి. ఇంతవరకు జర్మనులవల్ల ఎట్టి అటంకము కలుగలేదు.

నార్వేకు సంబంధించి దీవులు

ఇవి నార్వేకు సంబంధించినదీవులు. యూరోపులో నున్న నార్వే దేశభాగమునకు ఇవి చాలా దూరముగానున్నవి. ఇవి వెనుక నార్వేప్రభుత్వపరిపాలనక్రిందను ఇప్పుడు నార్వేను ఆక్రమించిన జర్మనుప్రభుత్వము యొక్క పరిపాలనక్రిందను ఉన్నవి. కాని జర్మను అధికారులుగాని జర్మను ప్రేరణపై పనిచేయుచున్న ప్రస్తుత అస్వతంత్ర నార్వే ప్రభుత్వమువారుగాని ఈదీవులను నిర్లక్ష్యముగా వదలివేసిరి. రష్యాతో యుద్ధము సాగించుటకై ఈదీవులలోని బొగ్గునిలువలను ఇప్పుడిప్పుడుపయోగింప మొదలిడిరి. జర్మను సైన్యము ఈదీవులను ఆక్రమింపదలచినదని ఇటీవల తెలిసి బ్రిటిషువారే ముందుగా ఆపని చేసిరి.

అచ్చటినుండి నార్వేదేశీయులు బ్రిటను వచ్చుట

ఆ దీవులలో నున్న నార్వేదేశీయులను బ్రిటిషువారు బ్రిటనుకు తెచ్చెను. వీరు లండనులోనున్న స్వతంత్రప్రియులను నార్వేపైని పలదండులో చేరెదరు. వీరికి గనులలో పని చేయుటలో అనుభవము మెండు. బ్రిటనులోని గనులలో వీరు పనిచేయగలరు.

దీవులపూర్వచరిత్ర

స్పిట్జుబర్గెనునుండి బయలుదేరి మిత్రసేనలు రష్యను రేవుపట్టణమగు వ్లాడివోస్టాకును జపాను ముట్టడించునట్లు జర్మనీ పురికొల్పుటే గ్రీరు ఉదంతముయొక్క రహస్యము" అని న్యూయార్కువర్డు టెలిగ్రాము అను పత్రికలో విలియంస్మిత్ గారు వ్యాఖ్యానము చేసిరి.

అమెరికా సంయుక్త రాష్ట్రములలో ఇండిపెండెంటు డెమోక్రాటిక్ పక్ష పత్రిక యగు 'బాల్టిమోరుపక్' గ్రీరు సంఘటనానంతరము జర్మనులు చేయుచున్న ప్రచారమును ఇట్లు విమర్శించెను.

"రూజ్‌వెల్టుగారి విదేశాంగవిధానము సరిపడని అమెరికనులకు జర్మనీ విజ్ఞప్తిచేసెను. సంపూర్ణతటస్థనాదులును అమెరికనులు జర్మనీ తెలిపిన వాదములకు తమ వాదమున కుపబలముగా వినియోగించుచో ప్రజల అభిమానమును కోల్పోదురు. అమెరికాసంయుక్త రాష్ట్రములలో వీరు సాగించు ఆందోళన ఫలితంగా ఆదేశపు విదేశాంగవిధానము మారునని ఆశించు జర్మనీకి అప్పుడు తీవ్రమగు నిరాశాభంగముకలుగును.

అమెరికా సంయుక్తరాష్ట్ర నౌకాదళ శాఖవారు గ్రీరుపైన జర్మనజలాంతర్గామి మొట్టమొదట దెబ్బతీసి కలహము ప్రారంభించెనని ప్రకటించెను. నౌకాదళశాఖవారు అబద్ధమాడరని గొప్ప ప్రతీతి. వారుచేసిన ప్రకటన అబద్ధమాడుచున్నదని జర్మనుప్రభుత్వముచేసిన ప్రకటన అమెరికనుప్రజలకు గ్రచ్చుకొనిరి. అట్లాంటిక్ యుద్ధములో బ్రిటనుదే పైచేయిగానుండుటయే జర్మనీ ఆగ్రహమునకు నిజమైనకారణము."

అమెరికనునావ ఎర్రసముద్రమున మునిగెను

బాంబువేసిన విమానమెవరిదో తెలియదు

వాషింగ్టను, సెప్టెంబరు 9:—

ఆదివారంనాడు ఎర్రసముద్రములో ఒక విమానమువేసిన బాంబుతగిలి, అమెరికను సరుకునావ "స్టీల్‌సీఫరరు" మునిగిపోయినట్లు సమాచారము వచ్చెనని స్టేటుశాఖవారు ప్రకటించిరి. కెయిరోలోని అమెరికనుమంత్రి ఈ బోట్టా తెలిపెను. బాంబువేసిన విమానము ఏదేశముదో తెలియదు. నావసిబ్బంది అందరు రక్షింపబడిరి.

రష్యనులు తప్పించుకొనుయత్నం మానుట

నార్వేలో నెనుక అండాల్సనీసు, లోఫోటను నార్వేకులమీద బ్రిటిషువారు దాడి సలిపియుండిరి. కాబట్టి నార్వేపై దాడి సలుపుట కిది క్రొత్తకాదు.

ఆక్రమణవివరములు

బ్రిటిషు యుద్ధనావలు బయలుదేరునపుడు స్పిట్జుబర్గెను స్వాల్బార్డుదీవులఆక్రమణకొరకు అని ఆ నావలలోని సైనికుల కెవ్వరికిని తెలియదు. యుద్ధనావలకు సహాయముగా విమానములు గూడ బయలుదేరెను. అసలు సంగతి ఇంత రహస్యముగా నుండుటవల్లనే ఈదీవుల రక్షణకు జర్మనులు ఎట్టి సన్నాహములును చేయలేదు.

స్పిట్జ్‌బర్గెనులో ఒక్కమాటైనను జర్మన్ విమానములు మిత్రమండలిసైన్యములపై దాడి సలుపలేదు. ఒక్క జర్మన్ విమానము మాత్రము పైగా ఎగిరెనుగాని చాలా ఎత్తుగానుండు

(6 పేజీ చూడుడు)

ఆంధ్రుల పూర్వోన్నత్యము

మతకర్తలు ఆంధ్రులు

చిత్రకళ గానకళలయందు ఆంధ్రులకే అధ్యక్షపీఠ మివ్వవలెను

బాపట్లలో శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారి ఉపన్యాసము

(స్వకీయవిలేఖిరి)

బాపట్ల, సెప్టెంబరు 7:—

బాపట్ల టౌను హాలులో శ్రీ చెలమపూడి సుబ్బారావుపంతులుగారి అధ్యక్షతను ఈనెల 5, 6 తేదీలలో శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారు మహాభారతదేశము గూర్చియు మహా ఆంధ్రదేశము గూర్చియు ఉపన్యసించిరి.

మహాఆంధ్ర దేశము

6 వ తేదిని మహాఆంధ్రదేశము గురించి శ్రీ లక్ష్మీనారాయణ పంతులుగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

ఆంధ్రులు తమ దేశపరిహద్దులను దాటి, క్రీస్తునకు పూర్వము 3 వ శతాబ్దముకాలము నుండియు, శాతవాహనుని కాలములోను, తరువాత విష్ణుకుండ్యులు, చాళుక్యులు, కాకతీయులు, విజయనగరరాజుల కాలములలో యావద్భారతదేశమంతటనే గాక, బర్మా మొదలగు దేశములలో గూడ ఆంధ్రరాజ్యమును స్థాపించి, పాలించిరనుటకు శాసనాధారము లున్నవి.

శాతవాహన ప్రభువైన శాలివాహనుడు విదేశదండయాత్రలను ప్రతిఘటించి దేశస్వాతంత్ర్యమును కాపాడి. శాలివాహన నిశకమును స్థాపించిరి. శ్రీ పార్వతీయ (శ్రీశైలము) ఆంధ్రప్రభువైన యజ్ఞశ్రీ శతకర్ణి అశ్వమేధమును గావించి ఆసేతుహిమాచల పర్యంతమును, ఆంధ్రయశమును వ్యాపింపజేసెను. కుళోత్తుంగచోళుడు ఓడసైన్యములను నిర్మించి, బర్మా మున్నగు దేశములు జయించెను.

మతకర్తలు

ఆంధ్రులకు మతకర్తలు కూడ నుండిరి. మహాయాన బౌద్ధమత స్థాపకుడగు నాగార్జునుడు మీమాంసమతస్థాపకులగు కుమారిల భట్టు ఘూర్జరదేశమున వైష్ణవమతమును స్థాపించిన వల్లభాచార్యులు, విద్యారణ్య, బసవేశ్వర, యోగాంతరామయ్య, నింబార్కరులు ఆంధ్రులు.

రామానుజుడు

శ్రీమద్రామానుజులు ఆంధ్రుడు. ద్రావిడులు కారు. ఓడము లేక ఉత్తరాదిబ్రాహ్మణుడు. వారితండ్రి ఆసూరి కేశవభట్టు. వారు రచించిన శ్రీ భాష్యము, వారు స్వయముగా తెలుగు లిపిలో వ్రాసిన ప్రతి, కాశ్మీరములోని విద్యాపీఠమునం దున్నది. వారు శ్రీ భాష్యమును శ్రీరంగములో రచించినను అరవదేవుడగు శ్రీరంగనాయకులకు అంకితమాయక, తెలుగుదేవుడగు శ్రీ వెంకటప్ప అంకిత మిచ్చెను. వారి జన్మస్థానమగు శ్రీ పెరుంబూదూరులో వారికై నిర్మింపబడిన దేవాలయమునందు ఆంధ్రవైష్ణవులే అర్చకులుగను, స్థానాచార్యులుగను, అధికారులుగ నున్నారు. తెలుగువారిదగు చాంద్రమానమునే అచ్చట ఉపయోగించుచూ, అరవ సంపర్క మేమియు లేకున్నారు. ఆసూరి వారి బంధువులును, శిష్యులును అగు, వింజమూరివారు, తిరుమలవారు, కంబాళవారు ఆంధ్రవైష్ణవులై, కృష్ణా గుంటూరు మండలములలో పలుచోట్ల నివసించుచున్నారు.

ఆంధ్ర మండలములలో, ఆసూరివారని ఇంటిపేరు కలిగి, శ్రీ రామానుజులవారివలె హరితసగోత్రులైన పలువురు వైష్ణవులు ఆంధ్రులు. నంబిళ్ల అను అరవపేరుగల పూర్వాచార్యులు, గుంటూరు మండలములోని, నంబూరు వాస్తవ్యులు. వీరి తెలుగుపేరు నంబూరు వరదరాజు పంతులు. ఈ వరదరాజస్వామికే లోకాచార్యుడని బిరుదు కలదు. మొత్తముమీద తెంగలసిద్ధాంతమునకును, విశిష్టాద్వైత సంప్రదాయమునకును జన్మభూమి ఆంధ్రదేశమనియే చెప్పవలెను.

విజ్ఞానాభివృద్ధికి తోడ్పడిన విధము

రాజకీయముగను, ఆధ్యాత్మికముగను మాత్రమేగాక, విశాల భారతదేశముయొక్క విజ్ఞానమునకును కళావృద్ధికిని ఆంధ్రులెక్కువగ తోడ్పడిరి. యావద్భారత దేశములో శిల్పమును, విశేషముగ విస్తరింపజేసినది ఆంధ్రులే. ఈ విషయమున భారతదేశములోని యే జాతివారును, ఆంధ్రులతో సరిరాగజాలరు. అమరావతిలోని బౌద్ధస్తూపములను, అజంతా, ఎల్లోరా ఉండవల్లి, నుహోలయములలో వరంగల్లు, తాడిపత్రి, వేసాక్షి, మధుర మున్నగు స్థలములలోని, విశాలమైన కట్టడములు, ఆంధ్రులయొక్క శిల్పనైపుణ్యమును వేనోళ్ల చాటుచున్నది. 17 వ శతాబ్దములో ప్రసిద్ధి వచ్చిన రాజపుత్రచిత్రకారులను మినహాయించినలెల చిత్రరచనయందు యావద్భారతదేశమునకును, ఆంధ్రులు పెట్టినదియే భిక్ష. అజంతా, నుహోచిత్రములు సీనికి తార్కాణములు.

లేపాక్షి దేవాలయములోని అద్భుత చిత్రపటములను ఆంధ్రు లింకను గనుపింపకుండుటయు, వాటిని చెడకుండ పెట్టుటకు ప్రయత్నమైనను చేయకుండుటయు, ఆ చిత్రములకు ప్రతులనైనను తీసియుంచుటకు ప్రయత్నింపకుండుటయు, ఆంధ్రుల ఆలస భావమును వ్యక్తీకరించుచున్నది.

గానకళ

గానకళయందు యావద్భారతదేశములోను ఆంధ్రులకు అగ్రస్థానము నియ్యవలసియున్నది. సామవేదమును, జయదేవ గీతగోవిందమును సూరదాసుని హిందీ కీర్తనలను పురందరదాసుని పిల్లారిగీతములను మినహాయించినయెడల, భారతదేశములో మరి గీతవాఙ్మయ మేది? త్యాగరాయ కీర్తనలను మినహాయించిన మరి సంగీత మేది.? జావళులు, క్షేత్రయ్య పదములు, అధ్యాత్మ కీర్తనలు, తరంగములు, మరియును లెక్కకుమారిన ఆంధ్రగీతములు, ఇంత విస్తారమైన గీత వాఙ్మయము భారతదేశభాషలలో దేనియందును లేదు. హిందీ గానము సంకరము. శుద్ధమైన భారతీయ గానకళ ఆంధ్రులది. యావద్భారతములో ఆంధ్రగానమే నిజమైన భారతీయ గానము. దీనినిపారశీమట్లతో కలిపి సాంకర్యము నొందింపకుందురు గాక.

మహాభారత దేశము

5 వ తేదిన శ్రీ లక్ష్మీనారాయణ పంతులు మహాభారత కాలమున భారతదేశముసరించి ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

ప్రాచీన భారతీయులు ఓడప్రయాణములు జేసి బర్మా, సయాము, హోనాం, మలయా, సుమత్రా, జావా, బోర్నియోదేశములకును పశ్చిమముగా మద్ర, గాంధార, పారశీక, ఉత్తరకురు భూములలో ప్రయాణములుచేసి అచ్చట వలసరాజ్యములు స్థాపించి పాలనజేయుచుండిరి. పై దేశములకేకాక చీనా, మంగోలియా, జపాను, టిబెట్టు, మంచూరియా మున్నగు దూరదేశములకు మతబోధకులనుబంపి అచ్చటచ్చట హిందూ విజ్ఞానమును, నాగరికమును విస్తరింపజేసిరి. ఇందులకు శాసనములు ఇతర పరిశోధనములే ఆధారములుగ నున్నవి. జావానాద్వీపములోని బూరుబుత్తూరు, ఆనాం మొదలగు స్థలములలో హైందవులచే నిర్మింపబడిన ప్రాచీన భవనములున్నవి. వాని శిల్పనైపుణ్యము వర్ణనాతీతము.

మెక్సికో, దక్షిణ అమెరికా ఖండములోని వివిధ దేశములలోను ఆర్య నాగరికతను వ్యాపింపజేసిరి.

పాహియాను, హనుమత్సాంగు, మెగస్తనీసు, అబ్దుల్‌రజాక్ మ్యానిజ్, మార్కోపోలో, పెరిప్లస్ రచించిన గ్రంథములు విదేశయాత్రికులు వారు హిందూదేశమును గూర్చి, భారతీయ సభ్యతను గూర్చి మహోన్నతాభిప్రాయములను తమ గ్రంథములలో ప్రకటించియున్నారు.

కలకత్తా ఆంధ్ర విద్యార్థిసంఘం

కలకత్తా, సెప్టెంబర్ 2:—

కలకత్తా ఆంధ్ర విద్యార్థిసంఘముయొక్క మూడవ వార్షికసభి గత ఆగస్టునెల 30 వ తారీఖున 'ఆనంద భవన'మందు చాల జయప్రదముగా జరుపబడెను.

నగరమందలి పెక్కు ఆంధ్రప్రముఖులు సభకు విచ్చేసిరి. శ్రీ సి. భాస్కరయ్యగారు (ఎం. ఎ. ఛీఫ్ ఆడిటర్, ఇ. బి. రైల్వే) అధ్యక్షత వహించిరి. సభవారు ప్రా॥ బుర్రా శేషగిరిరావు, సర్ సి. వై. చింతామణి, డా॥ రవీంద్రనాథ్ టాగోర్‌గార్ల మరణమునకు సంతాపము వెలిబుచ్చినపిదప, గడచిన సంవత్సరపు నివేదిక చదువబడెను. డా॥ కె. యస్. మూర్తిగారు (పి. హెచ్. డి. లివర్పూల్) ప్రస్తుతము 'సైన్స్'యొక్క దురుపయోగమును విపులముగా చర్చించుచు ప్రారంభోపన్యాస మిచ్చిరి. డా॥డి. యస్. నాయుడుగారు, శ్రీమతి సుశీలాదేవిగారు తదితరులు మాట్లాడిన తరువాత అన్యభాషా విద్యార్థుల కర్తవ్యముగూర్చియు సంఘాభివృద్ధినిగూర్చియు గంభీరోపన్యాస మిచ్చిరి వందనములతో సభ ముగిసెను. (ఉ. వి)

ఇల్లు సోదాచేయుట

పాలకొల్లు, సెప్టెంబరు 5:—

నర్సాపురంతాలూకా కవిటంగ్రామంలో మొన్నటి రోజున శ్రీ సరకాళ రామారావుగారి యింటిని స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టరు గారు సోదాచేసిరి. సోదా 2 గం॥ సేపు జరిగినది. కాని ఆక్షేపణీయమైన వాఙ్మయము ఏమీ దొరకనట్లు తెలిసినది.

ఎండలు జాస్తిగాకాయు

ఇప్పటికి దాదాపు 2 మాసములనుంచి వర్షములులేక ప్రజలు అల్లాడిపోవుచున్నారు. సస్యములకు విశేషనష్టం సంభవించును. దారుణమైన ఎండజేడిమికిన్ని ఉక్కపోతకున్నూ ప్రజలలో అనేక రుగ్మతలు ప్రారంభిస్తున్నాయి. (స్వ. వి.)

మా హైదరాబాదు లేఖ

క్షామనివారణ ప్రయత్నములు

(ఉ)

నైజాంప్రభువుగారి ఔదార్యము

హైదరాబాదులో ఖాదీపాఠశాల

(స్వకీయ విలేఖిరి)

హైదరాబాదు, సెప్టెంబరు 6:—

వర్షములు లేనందున ప్రజలుపడు బాధల నివారణకొరకై మహాఘనతవహించిన నిజాం ప్రభువువారు తమ స్వంతతాలూకాలలో యీ క్రింది ఏర్పాట్లుగావించినట్లు ప్రభుత్వప్రకటనశాఖవారు ప్రకటించుచున్నారు:

1. రైతులకు సహాయముగా ఋణములొసంగుటకు ఒక లక్షరూపాయలు ప్రత్యేకించుట.

2. ముకరమ్మాబాదు తాలుకాలోని కార్మికులు నివసించుటకై యిండ్లుకట్టుటకొరకు రు. 26,247 లు ఒసంగబడినవి. కరువు పరిస్థితులుగల యితర ప్రాంతములగూడ నిట్టి సౌకర్యము లొసంగబడుటకు ఏర్పాట్లు గావింపబడినవి.

3. రైతుల అవసరాలకు తగినంత గడ్డి నిలువచేయబడినది. ప్రక్కనున్న ప్రాంతముల వారి కోరికపై అందులో కొంత అక్కడి ప్రజల యుపయోగార్థ మొసంగబడుటకు స్థానికాధికారులకు అధికారమివ్వబడినది.

ఖాదీపాఠశాల

హైదరాబాదు నగరములో మధ్యరాష్ట్ర మహారాష్ట్ర చరఖాసంఘంవారు ఖాదీపాఠశాల నొకదానిని త్వరలోనే ప్రారంభించబోవుచున్నారు. దానిలో ప్రతిని ఏకులుగా చేయుట మొదలుకొని ఖాదీబట్ట తయారగు వంతవరకు వలయు సర్వవిధముల శిక్షణ నొసంగబడును. నిజమైన బీదవిద్యార్థులకు సహాయమొనర్చుటకు కూడ ఏర్పాట్లు గలవని తెలియుచున్నది. పాఠశాలలో చేరదలచుకొన్న వారు హైదరాబాదు ఖాదీప్రచార సంఘ కార్యదర్శిగారికి సెప్టెంబరు నెలాఖరులోపుగా దరఖాస్తులు పెట్టుకోవలెనని కార్యదర్శిగారు ప్రకటించుచున్నారు.

ఖమ్మంమెట్టు సాహుకార్లు

ఖమ్మంమెట్టులో యీ మధ్యపాటకప్రజనము చేసిన ధాన్యపు దోపిడీవిషయమై హైదరాబాదు సాహుకార్ల సంఘపతి నిగులు పోలీసు రివిన్యూశాఖా మంత్రిగారిని సందర్శించి తమ కష్టసుఖములు తెల్పుకొన్నట్లునూ, మంత్రిగారు శ్రద్ధతో విని తగుచర్య గైకొనగాడ్డానము గావించినట్లును తెలియుచున్నది.

భారతజ్యోతిర్విలాస్ మాసపత్రిక

మరాఠీభాషలో దత్తాత్రేయ నీలకంఠ పాండూగారు 'భారతజ్యోతిర్విలాస్' అను మాసపత్రిక ప్రకటింప ప్రారంభించిరి.

సెయింటుజాన్ చర్చికి నిజాంగారి విరాళము

మహాఘనతవహించిన నిజాంప్రభువుగారు కిందరాబాదులో నున్న సెయింటుజాన్ చర్చికి నెలకు రు 500 చొప్పున గ్రాంటు కొసంగినట్లు ప్రభుత్వప్రకటన శాఖవారు ప్రకటించుచున్నారు.

శ్రీ॥ శ్రీ॥ దేవత శ్రీరామమూర్తిగారు

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 5:—

శ్రీ దేవత శ్రీరామమూర్తి బి. ఏ., యం. యల్. సి. (కాంగ్రెసు) గారు 3 వ తేది ఉదయము చనిపోయిరని యిదివరకు వ్రాసియుంటిని. ఆగస్టు 31 వ తేదిని దిండిగల్లు కన్యకాపరమేశ్వరి బ్యాంకుయొక్క బ్రాంచిని మా పట్టణములో స్థాపించు సందర్భమున అగ్యక్షతవహించిరి. 2 వ తేదిని వారి రెండవకుమారుడు శ్రీ దేవత సుబ్బారావు అడ్వొకేటుగారితో కలసి కాకినాడవెళ్లిరి. నాటిరాత్రికి యింటికి సురక్షితముగా జేరిరి. 3 వ తేది ఉదయము 2½ గంటలకు హఠాత్తుగా నుండె ఆగిపోవుటవలన చనిపోయిరి.

శ్మశానవాటికకు అనేకవందల జనము విచ్చేసిరి. శ్రీ శ్రీరామమూర్తిగారిని స్మరించుచు శ్రీయుత వెన్నేటి సత్యనారాయణ, పటవర్తి సీతారాంశ్రేష్ఠి, మద్దూరి శివరామకృష్ణయ్య, మారిన నరసన్నగార్లు తదితరులు ఉపన్యసించిరి.

నాడేడిల్లా, సబుకోర్టు, మునసబుకోర్టులలో శ్రీ శ్రీరామమూర్తిగారి మరణమునుగురించి శ్రీయుతులు పుల్లెం పూడి అప్పారావు, తెబ్బాప్రగడ సుబ్బారావు, మద్దాలి వెంకటాచలం పంతులుగార్లు వగయిరాలు మాట్లాడిరి. జిల్లాజడ్జి అనంతనారాయణ గారు సంతాపతీర్మానము నొకదానిని వెలికొల్పుటకు సభవారు తీర్మానించిరి. (స్వ. వి.)

హస్తపరంసుద్ద

(*)

గృహపరిశ్రమలకు లాభకరము కాదు

వారణాసి నిపుణుల అభిప్రాయము

(స్వకీయ విలేఖిరి)

కడప, సెప్టెంబర్ 7:—

కడపజిల్లా రాజంపేటతాలూకా హస్తవరంగ్రామంవద్ద సుద్దగనులు యుండున్నవి. ఈ సుద్దగృహపరిశ్రమలకు లాభకరమా-కాదా? అను విషయము పరిశోధించునిమిత్తమై బెనారసు యూనివర్సిటీవారికి జిల్లాయధికారులు సుద్దశాంపిల్సు పంపియుండిరి. వారు పరిశోధించి ఈసుద్ద టెంపరేచరు యెక్కువగా యుండుటచే ఇది గృహపరిశ్రమలకు లాభకారికాదని ఫలితమును యిచ్చుచు, ఆర్టుకాలేజిలో విద్యార్థులకు గూడులుబొమ్మలు మొదలగునవి చేసి బోధించుటకు పనికివచ్చునని యొక సూచనచేసిరి.

ఇంకను ఈవిషయమై పరిశోధన జరుపసుద్ద శాంపిలులను మద్రాసుప్రభుత్వపు పరిశోధనశాఖకు పంపవలయునని స్థానికాధికారులు స్వేచ్ఛలు డెవలపుమెంటు ఆఫీసరు శ్రీముద్ద కృష్ణనాయుడుగారిని కోరిరి.

కడప మునిసిపాలిటి

జిల్లాకలెక్టరుగారి రిమార్కులు

కడప, సెప్టెంబరు 6:—

కడప మునిసిపాలిటి పరిపాలన నివేదికపై జిల్లాకలెక్టరుగారు తమ రిమార్కులలో ఈ క్రింది అభిప్రాయములు తెలిపిరి:—

"చేర్మెన్, కౌన్సిలర్లమధ్య, మంచి సామరస్యమున్నది. కమిషనరు, చేర్మెన్, సంబంధము కూడ బాగా యున్నది. కౌన్సిలర్లలోను యేలాటి స్పర్ధలులేవు. కౌన్సిలువారి యొక్క సంపూర్ణవిశ్వాసము చేర్మెన్‌గారు బడయుచున్నారు."

రోడ్లు

"రోడ్లయొక్క స్థితి తృప్తికరముగా యుండున్నది. పట్టణములో పెక్కురోడ్లు వెడల్పులేక ఇఱుకుగా యుండున్నవి. మునిసిపాలిటీవారు ముఖ్యమైనరోడ్ల తారువేయుటకు ప్రభుత్వమువారి అనుమతి కోరియున్నారు."

విద్య

"మునిసిపలు హైస్కూలు యస్. యస్. యల్. సి. పరీక్షల ఫలితము తృప్తికరముగా లేదు. హైస్కూలుఉపాధ్యాయులలో సహకారభావము లేదు."

మార్కెటు

"మార్కెటు చాలా హీనస్థితిలో యుండున్నది. వాటికి రిపేరీలు అవసరము. కాంపౌండుగోడ ముఖ్యఅవసరము."

పరిశుభ్రత

"బయట్ సర్వేచేయువరకు పరిశుభ్రత పెంపొందుటకు అవకాశముండదు. సర్వే అయినతేలప్ప యక్రోచు మెంటుపరిష్కరించి వీధులు విశాలముజేయుటకు యధికారులకు అవకాశముండదు. మునిసిపాలిటీవారు వెంటనే టవున్ సర్వేచేయగలందులకు పూనుకొనవలయును." (స్వ. వి.)

నెల్లూరులో ధకరుబాబగారు

నెల్లూరు, సెప్టెంబరు 5:—

మొన్న శ్రీ. ఏ. వి. తాకూరుబాబాగారు నెల్లూరులోని యానాది హాస్టల్‌ను, హరిజన హాస్టల్ మున్నగునవి సందర్శించిరి.

నిన్నరాత్రి పైడా సుబ్బరామయ్యగారు ఏ. వి. తాకూరు బాబాగారికి గొప్పవిందు చేసిరి.

నెల్లూరులో యానాది స్త్రీలకు కూడా హాస్టలు పెట్టిన బాగుండునని బాబాగారు సలహా నొసంగిరి. నెల్లూరు పోస్టు ఆఫీసు, సూపరింటెండెంటు ఆఫీసు, కలెక్టరుకచ్చేరిమీద "v" గుర్తుగల దీపములను బహు రహస్యముగా పెట్టిరి.

సాయంకాలము నెల్లూరు పురపాలక సంఘ పక్షమున శ్రీ. ఏ. వి. తాకూరు బాబాగారికి స్వాగత మొసంగబడెను. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ. ఏ. సి. సుబ్బారెడ్డిగారు స్వాగతము చదివిరి. (స్వ. వి)

యుద్ధవార్షికోత్సవము

సెప్టెంబరు 3 వ తేదీని ద్వితీయ యుద్ధవార్షికోత్సవము ఆంధ్రదేశములో గిద్దలూరు, మార్కాపురం, సూర్యాపేట, నందిగామ, పెనుగొండ, భీమునిపట్నం, పాలకొండ, పార్వతీపురం, మాడుగుల, దొడ్డిపట్ల, గన్నవరం, బల్లారి, కురుపాం, జయపురం ఆదవాని, శ్రీకాకుళం, బాపట్ల, విశాఖపట్నం, పత్తికొండ, ప్రొద్దుటూరు, హిందూపురం, మదనపల్లె, కర్నూలు, కోవిలకుంట్ల, రాప్తాడు, చీరాల, తాడిపత్రి, గురజాల, ఆవనిగడ్డ, తుని, కడప, అనంతపురం, తాడేపల్లిగూడెం, భీమవరం, రామచంద్రాపురం, తెనాలి, నిడదవోలు, మంగళగిరి, ఒంగోలు, నెల్లూరు, నూజివీడు, గ్రామములందు జరిగినట్లు మావిలేఖరులు తెలుపుచున్నారు.

సంపాదకుడు.

వెలుగోడు దొమ్మి కేసు

డోనులో విచారణ ప్రారంభమగుట

సబ్‌మాజస్ట్రేటు సాక్ష్యము

(స్వకీయవిలేఖిరి)

కర్నూలు, సెప్టెంబరు 8:—

గతవారం డోనుడివిషనల్ మేజిస్ట్రేటుగారగు డి. ఆర్. సుందరంగారియెదుట వెలుగోడుదొమ్మికేసు విచారణ డోనులో ప్రారంభమయ్యెను.

గత ఫిబ్రవరినెల 7వ తేదినాడు మోహరం సందర్భమున పోలీసులు తుపాకులు పేల్చినపుడు ఒకడు చనిపోయెను. తీవ్రగాయములకు గురియై కర్నూలు ప్రభుత్వఆస్పత్రిలో చికిత్సపొందిన ఇద్దరు పుల్లారెడ్డి గొల్లసుబ్బన్నగార్లు వెలుగోడు గ్రామమునకు చెందిన 34 హిందువులు నందికొట్కూరుపోలీసులచే అనేకనేరములకు ఐ. పి. సి. 147, 148, 323, 332, 152 సెక్షన్ల క్రిందను సి. ఆర్. పి. సి. 149 సెక్షనితోకలిపి చార్జి చేయబడిరి.

ఛార్జిషీటు

వెలుగోడు గ్రామములో మహమ్మదీయులక్షీర్లను గాలేరునదికి మోహరంఆఖరురోజున హిందువుల పెద్ద దేవరద్వారా తీసుకొనిపోవు విషయమై తగాదాయుండెను. ప్రజాశాంతికి భంగము కలుగకుండుటకై వెలుగోడు పోలీసువారు రిజర్వుపోలీసు సహాయముతో గ్రామమున నుంచబడిరి. 7 వ తేది రాత్రి ముద్దాయిలు అపాయకరమగు ఆయుధములతో అక్రమసంఘముగ ఏర్పడి ఊరేగింపు అడ్డగించి మహమ్మదీయులను కొట్టి ప్రభుత్వోద్యోగులు తమ ధర్మములు నిర్వర్తింపకుండునట్లు అడ్డపడి రని చార్జిషీటు నందు తెలుపబడెను.

సాక్షుల వాఙ్మూలము

కాల్పులు జరిగినపుడు వెలుగోడులో నుండినట్టియు, పూర్వం ఆత్మకూరు సబ్‌మేజిస్ట్రేటుగా నుండిన జనాబుఖాజా మొహిద్దీన్ అహమ్మద్ సాహెబుగారు ప్రాసిక్యూషను పక్షమున మొదటి సాక్షిగా విచారింపబడిరి.

వీరు ఈ క్రిందివిధముగ సాక్ష్యమిచ్చిరి:—

పెద దేవర స్థలమునందున్న రాళ్లు హిందువులకు పవిత్రమైనవి. ఈ రాళ్లను తొక్కకుండ మహమ్మదీయులు తమ ఊరేగింపును జరుపుకొనవచ్చునని హిందువులు అంగీకరించిరి. మొదటిజట్టుపోర్లు ప్రశాంతముగ రాళ్లను తొక్కకుండ ఈ స్థలము దాటిపోయిరి.

అది పోయిన కొద్దినేపటికి రెండవపోర్ల ఊరేగింపు తెచ్చుటకు ముస్లిం నాయకులను అబ్దుల్ ఆజీజ్ గారు నన్ను అడుగుచుండగా యెక్కువజనము రాళ్లచుట్టూరు చేరుటకు ప్రారంభించిరి. అందువల్ల వీధంతయు వీరితో ఆక్రమింపబడగా జనులను దూరముగాచేయుటకు ఉత్తరువును సర్కిల్ యిన్‌స్పెక్టరు కోరగా నొసంగబడెను. ఆ తీరున నే పోలీసులు జనులను వెనుక త్రోయుటకు యత్నించిరి. గాని జనులు వెనుకకు పోవుటకు యిచ్చగించలేదు. గుంపునుండి రెండు రాళ్లు విసరబడెను.

లాఠీఛార్జి

ఆ సమయములో సర్కిల్ యిన్‌స్పెక్టరు నా దగ్గరకు వచ్చి గుంపును అణచుటము అశక్యముగా నున్నది గాన లాఠీచార్జికి ఉత్తరువు యివ్వవలసినదని కోరిరి. పరిస్థితిని చూచి లాఠీచార్జికి ఉత్తరువు యిచ్చితిని, ఈ లాఠీచార్జి వల్ల పరిస్థితి బాగుపడలేదుగాన మరియొక సారి లాఠీచార్జి చేయుటకు ఉత్తరువు యిచ్చితిని. గుంపు వెనుకకు వెళ్లెను గాని విపరీతమైన రాళ్ళవర్షము మా పైబడెను.

యీ రాళ్లు సర్కిల్ యిన్‌స్పెక్టరు, సబు యిన్‌స్పెక్టర్లు, పోలీసు జవానులు పైబడెను. హిందూ నాయకులు, గ్రామమేజిస్ట్రేటు మెల్లగా వెనుకకు సర్దిరి. నా యెడమ చెయ్యిపై ఒక రాయిపడెను. సబ్ యిన్‌స్పెక్టరు సుబ్బారెడ్డి నెత్తిపై రాళ్లు పండినందువల్ల నెత్తురుకారి గాయముకలిగించెను. ఇతర పోలీసుజవానులకు, సర్కిల్ యిన్‌స్పెక్టరు కూడ గాయములు తగిలెను. ఈగాయములవల్ల ఒక రిజర్వు కాన్‌స్టేబిల్, హెడ్ కాన్‌స్టేబిల్ స్మృతప్పి క్రింద పడిపోయిరి గుంపు మాత్రము ఉగ్రతతో దొమ్మిచేయు వారుగా నుండి మా పైకివచ్చునట్లు కనబడిరి.

ఆసమయములో రెండవపట్టు పీర్లు దేవర రాళ్లు దగ్గరకివచ్చుచుండిరి. కొన్నిరాళ్లు నాపైనను పీర్లను తేచ్చుచుండిన వారిపైనను పడెను. ఆ సమయములో పరిస్థితి చెయిజారినదని తలంచితిని

కాల్పులు

సర్కిల్ యిన్‌స్పెక్టరుగారు నాదగ్గరకు వచ్చి కాల్పులకు ఉత్తరువు యివ్వవలసినదని కోరిరి. అటుపిమ్మట రిజర్వుదళమువారు నా ఉత్తరువుప్రకారము కాల్పులను ప్రారంభించిరి. గుంపు వెనుకకుపోయెనుగాని రాళ్లు పడుచున్నందువల్ల రెండవసారికూడ కాల్పులకు అవసరము ఏర్పడెను. అటుపిమ్మట గుంపు చెదరిపోవుటకు ప్రారంభించిరి. కాల్పులవల్ల పరిస్థితి చక్కబడెను. యిందువల్ల ఒకడు చచ్చి పురి యిరువురికి గాయములు తగిలెను.

క్రాసుపరీక్షలో చీకటిపడినప్పుడు రాళ్లురువ్వడం ప్రారంభమయ్యెననియు అందుచే రాళ్లురువ్విన వారిని తాను గుర్తింపజాలననియు, సాక్షి చెప్పెను.

సబ్‌ఇన్స్పెక్టరు డి. నాగరాజనుగారు

తరువాత సబ్‌ఇన్స్పెక్టరు డి. నాగరాజనుగారి సాక్ష్యము తీసికొనబడెను. 7 వ తేది జరిగిన సంఘటనములను వివరించుచు వీరు సాక్ష్యమిచ్చిరి.

క్రాసుపరీక్షలో చీకటిపడియుండెననియు అందుచే రాళ్లురువ్విన వారిని తాను గుర్తింపజాలకుండెననియు ఇతర పోలీసు కాన్‌స్టేబిలులు రాళ్లు రువ్విన వారి పేర్లను కొన్నిటిని చెప్పెననియు సాక్షి అంగీకరించెను.

అంతటితో కేసు విచారణ ఆపబడెను. మరల ఈ నెల 19 వ తేదిని విచారణ జరుగును. ప్రాసిక్యూషను తరపున మొత్తం 43 మంది సాక్షులున్నారు

ఆంధ్రశ్రామిక సమస్యాదర్పణం

ప్రచారకులకు శ్రీ మంచేశ్వరశర్మగారి విజ్ఞప్తి

కోవూరు, సెప్టెంబరు 6:—

ఆంధ్రశ్రామిక గర్భసంఘటన సంఘపు కార్యదర్శి శ్రీ రె. మంచేశ్వరశర్మగారి ప్రకటన గావించుచున్నారు:—

ఆంధ్రదేశంలోని పైత్వాకీరైతు, జమీందారు, వ్యవసాయపుకూలి, పాలేరులు, ఏనాదులు, కొండజాతులు, బస్తీలోని ఫ్యాక్టరీ కూలీలు, ఆయాపరిశ్రమల ఫ్యాక్టరీ కూలీలు, యంత్రశాలయ పనివారలు, ఓడలు రైళ్లు పడవలవద్ద పనిచేయునట్టియు, వాటి సంబంధమైన కర్మాగారాలలో పనిచేయునట్టియు కార్మికులు బండిలోలువారు, కారులలో పనిచేయువారు, మునిసిపాలిటీ, యూనియన్లలో పనిచేయు గ్రామ పారిశుద్ధ్యమునకు సంబంధించిన కష్టజీవులు మొదలైనవారి సమస్యలు; వారి నివారణోపాయములు ఆయా వుద్యమములకై ఏర్పడిన సంఘములు; సదరు సంఘములపుట్టుక; వారి నడుపుచున్నవారు; అవి ఎక్కడెక్కడ ఏ విధముగా పనిచేయుచున్నదీ మొదలైన వివరములతో 'ఆంధ్రశ్రామిక సమస్యాదర్పణము' అనుపేరట ఒక గ్రంథమును ప్రచురింపదలచితిమి

అందుచేత పై వుద్యమములను నడుపుచున్న ప్రచారకులు, సదరు సంఘాధికారులు, పదవీజేబులకు మీనమేషంలేకుండా వివరములను గూర్చి పై వివరాలతో ఒక సంజాయిషీని వ్రాసి, సంతకముచేసి, సెప్టెంబరు నెలాఖరులోగా యీ కార్యాలయమునకు పంపగోరెదము.

తక్షణమే జలుబును నిర్మూలించుము

జలుబును ఉపేక్షించిన క్లిష్టములైన శ్వాసావయ వ్యాధులు కల్గును. వెంటనే ఎలెంబిక్ గ్లైకోడిన్ టెర్ప్ వసాకాను ఉపయోగించి జలుబు, దగ్గును నివారించుకొనుము.

ఎలెంబిక్ గ్లైకోడిన్ టెర్ప్ వసాకా

పడిశెమును దగ్గును కుదుర్చును

తొమ్మిదేండ్ల వేదన ఒక్కరోజులోనే కొంచెము నయమైనది

"61-వ ఏట ఒక నూతన స్త్రీ"

ఇర్వింగ్స్ ఈస్ట్ వైట్ టానికిబిళ్లలు

IRVING'S Yeast-Vite TONIC TABLETS

కృతజ్ఞత

అయ్యా, జఠరరస సంబంధమైన కురుపులచే ఎక్కువ బాధపడుచుండ ఒకనాడు మీ ఈస్ట్-వైట్ ప్రకటనను పత్రికలో చదివి వెంటనే దీనిని పరీక్షించు నిమిత్తము నా భర్తతో ఒకసీసా తెమ్మని చెప్పితిని. 9 ఏండ్లుగా అతిదారుణవేదనచే బాధపడుచు దీనికి తగినమందే లేదనుకొని నిరాశాపరులనైతిని. చివరకు 'ఎక్స్‌రే' (X-ray) చికిత్స కూడా యైనది. ఒక్కొక్కప్పుడు బాధ రెండింత లగుచుండెను. నడుచుటకుకూడా వీలులేకుండెను. మీ ఈస్ట్-వైట్ బిళ్ళలకు నే నెంతయో కృతజ్ఞురాలను. ప్రారంభించిన మొదటిరోజే కొంచెము నయమైనది. ఇప్పుడు నొప్పి ఏమాత్రము లేదు. ఇప్పుడు ఒక నూతన స్త్రీ నైనాను. నావయస్సు 61.

ఈసంగతి పొరుగింటివారితో చెప్పితిని. ఒక స్త్రీ నిద్రవిహీనతచే బాధపడుచుండెను. ఆమెకూడా మీ బిళ్ళలను సేవించి గుణము నొందినది. ఈబిళ్ళలు లేకుండ నేను యుండజాలను. ఎవరు ఏరోగముతో బాధపడుచున్నను దీనినే సేవించునట్లు ప్రోత్సహింతును. ఇట్లు: యం. యస్. (M.S.)

కాలియూరుక్క చీలమండలో వాపు

ఇప్పుడు నాకు యేమున్నూ 74 బస్తీ కొప్పులేదుండా నడవగలను అయ్యా, మీ ఈస్ట్-వైట్ నా కెంత మేలు చేసినదో మీకు తెలుప అపేక్షించుచున్నాను. నా కాలియొక్క చీలమండలో వాతరోగముచే బాధపడుచుంటిని. పత్రికలో మీప్రకటన చూచి ఒకసీసా కొంటిని. 6 సీసాల బిళ్ళలను సేవించితిని. ఇప్పుడు పూర్తి గుణమైనది. కొప్పిలేకుండ నడువగలను. 74 ఏండ్ల నావయస్సును బట్టిచూచి ఇది అద్భుతమైన ఔషధము. ప్రతియొకరికి దీనినే సిఫారసుచేసెదను. ఆర్

లండను మార్కెట్టు

(యూ. పి. కేబిల్)

లండను, సెప్టెంబరు 8:—

స్టాక్ ఎక్స్ఛేంజిలో ధరలు స్థిరంగా నుండెను. గిల్టు ఎడ్జిల వల గిరాకివల్ల పెరిగెను. కాంగర్సుకు కూడా గిరాకి యుండెను. స్టేపుల్ పట్టాల వాటాలు స్థిరంగా నుండెను. బట్టుకు షిప్పింగు వాటాలు మినహాయి మిగతా వలలతో నుండెను. విదేశీయ బాండ్లు మందంగా నుండెను.

విదేశ ధరలు

(రూలరు ప్రత్యేక వైర్)

లండను వెండి బంగారు

లండను, సెప్టెంబరు 8:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23 7/16	23 7/16
బ్రాన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, సెప్టెంబరు 8

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు	3½% పౌ 69½	69½
కాన్సోల్సు	2½% 81-7/8	82-1/8
కన్వర్షనులోను	3½% 105-1/2	105-3/4
యుద్ధపత్రములు	3½ 105-3/4	106/-
ఫండింగులోను	4% 115¼	115-7/16
విక్టరీబాండ్లు	4% పౌ 2/-	112¼
చార్టర్డుబ్యా॥ ఐ. ఎ. & సి.	9-1/4	9-1/4
ఈస్టరను బ్యాంకు	పౌ 4-3/4	4-3/4
హాంగ్ కాంగ్ షాంగేబ్యాంకు	78/-	77/-
నేషనల్ బ్యాంకుఆఫ్ ఇండియా	32/-	32/-

న్యూయార్కు డూడి

	న్యూయార్కు శనివారము క్లోజింగు	సెప్టెంబరు 8 సోమవారము క్లోజింగు
అక్టోబరు	17.50/17.52	17.75/17.75
నవంబరు	17.69/17.70	17.91/17.94
జనవరి 1942	17.74/17.74	17.99/17.99
మార్చి	17.88/17.89	18.12/18.15
మే	17.99/17.99	18.33/18.34
జూలై	17.97/17.97	18.27/18.27
మధ్యరకము హాజరు	8.16	8.40

October (Highest) 17.75 at 15.01
" (Lowest) 17.28 at 12.22

న్యూయార్కు మారకం

న్యూయార్కు, సెప్టెంబరు 8:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	మీద 4.03¾	4.03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, సెప్టెంబరు 8

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధర లీ క్రిందివిధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్ (క్రొత్త ఏప్రిల్ మే 1942)	279 0 0
ఉమ్రా (డిసెంబరు జనవరి)	221 8 0
బెంగాల్ (డిసెంబరు జనవరి)	165-12-0
బ్రోచ్ (క్రొత్త ఏప్రిల్-మే 1942)	
" " అత్యధికధర	281 0 0
" " అత్యల్పధర	278 8 0

దూది ధర అనుకొన్న దాని కంటె ఎక్కువగా ప్రారంభమై కొద్ది హెచ్చుతగ్గులతోనుండి తరువాత మందగించెను. ముగింపు వేళకు ధర మందంగా నుండెను.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, సెప్టెంబరు 8:—

షేర్ మార్కెటులో ధరలు స్థిరంగా నుండెను. బొగ్గులు, దూది, నారములకు తేయాకులు ముఖ్య పారిశ్రామిక వాటాలకు మంచి గిరాకి యుండెను. ఇనుపరింగు వాటాల వెల గిరాకివల్ల పెరిగెను గవర్నమెంటు సెక్యూరిటీలు కూడా స్థిరంగా నుండెను.

కొలంబో రబ్బరు

కొలంబో, సెప్టెంబరు 8

షీటు రబ్బరువెల చాప 55½ క్రేప్ 57 సెంట్లు.

శనివారంనాటి ముగింపువలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (జాఫను 1-కి) రూ 32/25
కొబ్బెరనూనె తెల్లది (యస్ ఓ బి టన్ను 1-కి) రూ. 287/50 (నామకం)
(అ. ప్రె.)

బొంబాయి పంటలు

బొంబాయి, సెప్టెంబరు 8:—

గోధుమలు	(మే)	రూ 7-1-6
అవిశెగింజలు	(మే)	రూ 9 10 0
వేరుసెనగలు	(డిసెంబరు)	రూ 46-2-6

(అ. ప్రె.)

లోహపు మార్కెటు

మదరాసు, సెప్టెంబరు 9:—

బంకుమలాము రేకులు:— డోరియా రేకులు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట 28-0-0
26 " " బండలు 45-0-0

పాదారేకులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు 24 గేజి రూ 34-0-0
" 26 గేజి రూ 40-0-0

కుటల్ షీట్సు గుండ్రనివి యం.యస్.

చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)

గలం. యస్. గుండ్రనివి	3/16		32-0-0
1/4	26-0-0	5/16	25-0-0
3/8	24-0-0	1/2" టు 1"	23-0-0

కడ్డీలు (హండ్రెడు వెయిట్)

చుక్కకడ్డీలు	¾ × ¼	30-0-0
డిటో	¾ టు 1 × 3/16	28-0-0
డిటో	1/4 నుండి ¾ × 1" × 3" నూరువంతున నుండి 3	26-0-0
స్క్వేర్ కడ్డీలు	¼" టు ½" × 1" టు 3"	4-0-0
ఓక్సిల్ కడ్డీలు	1½" నుండి 2	32-0-0

(ఉక్కు రేకులు బారంవెల)

(ధరలు నూటికి ప్రకారం)

1" × 2" × 2	రేకులు	బా. 1-కి	29-0-0
8 రేకులు	30-8-0,	4 రేకులు	31-0-0
5 రేకులు	32-0-0,	6 రేకులు	33-0-0
7 రేకులు	33-0-0	8 "	34-0-0
9 రేకులు	34-0-0	10 "	35-0-0
11	35-0-0	12 రేకులు	36-0-0
13 రేకులు	37-0-0		

యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు)

1/16" టు ⅜"		38-0-0
యం. యస్. పీపాకట్లు	1/16" × 1" టు 2"	32-0-0
"	½ × 1 టు 1¾"	30-0-0
యం. యస్. కోణములు		
"	⅜"	32-0-0
"	3/16"	32-0-0
"	¼" టు ½"	32-0-0

సిమెంటు (ఒక టన్ను) డాల్మియా 42-8-0

మార్కెటులో ధరలు హెచ్చుతగ్గులుగా నుండెను.

చెన్నపురి ధరలు

మదరాసు, సెప్టెంబరు 9:—

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

2½% 1948-52 97/12/0 3% 1941 100/1, 3% 1951-54 99/13, 100-2-0 3% డిఫన్సుఋణ 1946 102/- 3% 1963-65 95/1 3½% జి. పి. 96-0-0 3½% 1947-50 103-2-0 4% 1948 103/14 104/- 4% 1960-70 110-8-0, 110-12-0 4½% 1955-60 113/14 5% 1945-55 111/5.

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% 1952 99-5-0 99-5-6 3% 1958 99-4-0, 3% 1959 97-0-0.

మైసూరు ప్రభుత్వము

3% 1956-61 104/13, 3½% 1951-58 98-0-0, 4% 1953 63 115/10, 5% 1955 127/4, 6½% 1941-51 101/-

కొచ్చిను ప్రభుత్వము

3½% 1956-61 104/14, 5% 1943-53 105/8 4½% 1956 105/0.

వేరుసెనగలు

చెన్నపురి, సెప్టెంబరు 9

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)

మెషిన్ పప్పు ఆఫీసురకం	33-8-0 34-0-0
స్థానిక రకం	32-0-0

వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు కలది 1-కి) వెల టెక్కు రకం 67-0-0
ఎక్స్ పెల్లర్ 69-8-0 70/-
టెంకాయనూనె కాండి పెజాంగ్ 500 పౌ కలది వెల కొలంబో 75-0-0.

ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు ధర ఇంగ్లీషు కాండి 500 పౌనులు కలది 1-వ రకం 82 8 0. 82 8-0

చక్కెర ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 9

ఫ్యాక్టరీ		28-14-9
కాన్పూరు	28-0-9	28-8 9
ఉయ్యూరు		28-4-9
సామర్లకోట		28-4-9

వెండి బంగారు ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 9:

సువరను 1-కి (టోకుధర)		28 10 0
సువరను 1-కి (చిల్లరధర)		28 10-6
మింటుబార్ గోల్డు తులా 1-కి	(రెడి)	42 2 0
" "	(వా)	42 4 0
గోల్డుస్టాండర్డు తులము 1-కి		41 13 0
నీమపెండి తులము 100-కి	(రెడి)	63-14 0
పెండి "	(వాయి)	62 15 0
వెండితులము 1-కి		0.10 6

మదరాసు రేడియో

(11-9-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41-27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. గ్రామఫోను రికార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ యస్. దక్షిణామూర్తిశాస్త్రి (వీణ) 9-0 ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం కళాశాలకై ప్రసారం. 1-50 గం. అమెరికా నృత్యగీతం. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. శ్రీ టి. జి. యస్. వీరరాఘవాచారి (గాత్రం) 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం (తమిళం) 4-30 గం. యుద్ధోపయోగమును పంగీతపురికార్డులు. 5-0 గం. శ్రీ యస్. దక్షిణామూర్తిశాస్త్రి (వీణ) 5-45 గం. జంత్రప్రమేళనం. 6-0 గం. ఆంగ్లమునవార్తలు. 6-5 గం. శ్రోతలనుండి లేఖలు. 6-15 గం. తెలుగులో ప్రపంచవార్తలవిమర్శ. 6-30 గం. శ్రీ సుబ్రహ్మణ్యభారతి పాటలు (శ్రీమతి యస్. సి. వసంతకోకిలం, శ్రీ కూడమంగలం శ్రీనివాసన్) 7-0 గం. తిరుచినాపల్లిలోవలె, శ్రీ భారతీగారి జీవితం గూర్చి - శ్రీ ఆర్. కృష్ణమూర్తి ప్రసంగం. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. తిరుచినాపల్లిలో వలె. 8-45 గం. శ్రీ సి. సుబ్రహ్మణ్య భారతి పాటలు. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. యుద్ధవార్తల విమర్శ. 10-0 గం. నుండి 60.98 మీటర్లలోవలె. 10-30 గం. ముగింపు

(41.27 మీటర్లు.) సాయంకాలం 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలోవలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 6-30 గం. మళయాళంలో వార్తలు. 6-45 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీ జి. యస్. విజయరావు (శ్రీ సి. సుబ్రహ్మణ్య భారతి పాటలు) 10-0 గం. శ్రీ చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లై రికార్డులు. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (396 మీటర్లు.) ఉదయం: 7-30 గం. సంగీతం 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ బి. యస్. రామ అయ్యంగారు (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను రికార్డులు. 9-0 గం ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. ఫిలింపాటల రికార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ బి. యస్. రామ అయ్యంగారు (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2 5 గం. విద్యావిషయిక ప్రసారం. 2-30 గం. ముగింపు.

3-వ ప్రసారం. సాయంకాలం 5-0 గం. శ్రీమతి యం. రుక్మిణి (మురళి) 5-45 గం. సంగీతపాఠం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు 6-5 గం. శ్రీమతి యం. రుక్మిణి (మురళి) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. శ్రీ భారతి మేధాశక్తిగూర్చి శ్రీ ఆర్. కృష్ణమూర్తి ప్రసంగం. 7-15 గం తమిళనాటిక. 7.30 గం. ప్రకటనలు. 7-35 తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ యం. యస్. దండపాణిదేశికరు (భారతీపాటలు.) 8-45 గం. తమిళనాటిక. 9-20 గం. ఆంగ్లమునవార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9.45 గం. యుద్ధవార్తల విమర్శ. (బి. బి. సి. ప్రసారం.) 10-0 గం. ముగింపు.

స్థానిక సంస్థలు: నిర్మాణకార్యక్రమము

ఆం. రా. కాం. సంఘపునర్యాలరు

చెన్నపురి, సెప్టెంబరు 8:—

ఆం. రా. కాం. సంఘ నిర్మాణ సంఘ డైరెక్టరు శ్రీ తంగిరాల రాఘవరావుగారు ఆంధ్రదేశ ముఖ్యస్థానిక సంస్థలన్నియు ఇంతవరకు గావించిన ఏర్పాటులను వెంటనే గాంధీజీ కోరినందున తెలుపవలెనని శ్రీరిపుడు సంఘాధ్యక్షులకు ఒక ప్రశ్నావళిని తయారుచేసి జారీచేసిరి. 15 వ తేదీ సెప్టెంబరులోపున సమాధానములు చేరవలె నని కోరుచున్నారు.

మదరాసు, సెప్టెంబర్ 8:—

చేనేత పరిశ్రమ విచారణ సంఘం అధ్యక్షులను డా॥ పి. జె. తామసు ఎం. ఎ. గారు, రా॥ బి॥ హెచ్. ముఖర్జీగారు, నేడు గవర్నమెంటు లెక్సటైలు ఇనిస్టిట్యూటు చూడబోయిరి. ప్రిన్సిపాలు కె. ఎస్. శర్మగారు వారిని సన్మానించి, అన్ని పరిశ్రమల తరగతులను చూపిరి. సంఘ సభ్యులు జరుగుచున్న పనిచూచి సంతృప్తి వెలిబుచ్చిరి.

మద్రాసు హైకోర్టు:

స్లీడరుపై శిక్షణచర్య

(ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ జెంటిల్ న్యా॥ సోమయ్యగారలు)

చెన్నపురి, సెప్టెంబరు 8:—

వృత్తిలో దుర్నడతకుగాను, ఒక నెల వృత్తి నుండి తొలగించుచు శిక్షణచర్య ఏలనైకొనరాదో తెలుపవలసినదిగ నెల్లూరు స్లీడరును న్యాయమూర్తులు అడిగిరి.

సదరు స్లీడరు తనఫీజు ముట్టనిదే ముట్టిన పని నెల్లూరుజిల్లా మునసబుకోర్టులో సర్టిఫికేటును దాఖలుచేయగ, సందేహము కలుగక జిల్లాజడ్జి విషయమును విచారించి, వృత్తిలో స్లీడరు దుర్నడతగూ పెనగుచూ హెచ్చరిక నిచ్చిన చాలునని తెలిపిరి.

న్యాయమూర్తులు స్లీడరువృత్తిలో దుర్నడతగూ పెనగుచూ ఒక మాసము వృత్తినుండి తొలగించుచు ఉత్తర్వుల నిచ్చిరి.

* * *

భారతరక్షణ నిబంధనలక్రింద నేరము

(న్యా॥ హార్విల్ గారు)

ఈరోడు సత్యాగ్రహ సంఘాధ్యక్షుడును వకీలునుఅగు శ్రీ ఇ. ఎస్. గణపతి సుబ్రహ్మణ్యఅయ్యరు సత్యాగ్రహసభలు ఏర్పరచెనని ఈరోడ్డు సబ్‌డివిజనులు మేజస్ట్రేటుచే భారతరక్షణనిబంధనలు 121, 38 (5) క్రింద ఒక ఏడాది కఠినశిక్షను రు 500 జరిమానా విధించెను. అప్పీలు పై జిల్లా జడ్జి శిక్ష కఠినమైనదియైనా హెచ్చుగాదనియు, అప్పెలెంటు క్రిందికోర్టులో నేరమును ఒప్పుకొని పైకోర్టుకు అప్పీలు తెలుపుట సవ్యముగ లేదనును అప్పీలును కొట్టివేసిరి.

న్యాయమూర్తి రివిజను పిటిషనును తీసుకొనుచూ నేరస్థుని జామీనుపై విడుదలచేయ ఉత్తర్వుల నిచ్చిరి.

శ్రీ, కె, భాష్యం జె. ఆర్. సుబ్బప్పరావుగారలు పిటిషనర్ల తరపున వాదించిరి.

* * *

ఋణనివారణ సహాయ చట్టంక్రింద కేసు

(న్యా॥ బర్న్, న్యా॥ కింగ్ గారలు)

న్యాయమూర్తులు, ఋణనివారణ సహాయ చట్టం (4) 1938 క్రింద ఋణములను తగ్గించవలెనని అప్పెలెటు కోర్టుకు దాఖలు చేయబడిన దరఖాస్తులను క్రిందికోర్టుకు పంపుట యుక్తమసునా అను ప్రశ్న వచ్చిన కేసు సందర్భమున ఫుల్ బెంచికి రిఫరుచేసిరి.

* * *

కేసు వివరములు

దరఖాస్తులీ క్రిందిపరిస్థితులలో దాఖలు చేయబడెను. తనఖాబాకీ మొత్తం రూ 16 వేలు రాబట్టుకొనుటకు వాది ఏలూరి సబార్డినేటు జడ్జికోర్టులో దావా తేగా కొంత మొత్తమునకు వారు డిక్రీనిచ్చిరి. దానిపై వాది బాకీమొత్తంతయు తనకు రావలసియున్నదనియు, ప్రతివాది దావా మొత్తము కొట్టివేయవలసినదిగను హైకోర్టుకు అపీళ్ళను దాఖలు చేసుకొనిరి.

న్యా॥ బర్న్, న్యా॥ కింగ్ గారలు అప్పీళ్లను విచారించి అప్పీలునకు అనుమతినిచ్చుచూ ప్రతివాదుల దరఖాస్తులను ఖర్చులతో సహా కొట్టివేసిరి. దానిపై తాళు వ్యవసాయదారులమనియు, ఋణనివారణ సహాయచట్టం క్రింద తమ ఋణములను తగ్గించవలెననియు దరఖాస్తులు పరిష్కరింపబడే పర్యంతము డిక్రీని హైకోర్టు వారు నిలుపవలెననియు, హైకోర్టునా రిచ్చిన డిక్రీమొత్తమును సదరు చట్టంప్రకారం తగ్గించవలెననియు దరఖాస్తులు దాఖలు చేసిరి. పిటిషనర్లు 51 లాపిల్లీ 606 లోని న్యా॥ పాండురంగరావు, న్యా॥ కృష్ణస్వామయ్యంగారలు తీర్పు నెత్తిచూపుచూ, మొదటిదఫా హైకోర్టు తీర్పుప్రకారం బాధ్యతపడినపుడు, మద్రాసుఋణనివారణ సహాయకచట్టం 7-8 సెక్షన్లప్రకారం ఋణమొత్తాన్ని తగ్గించుమనే దరఖాస్తు దాఖలు చేయవచ్చునని యు వారి తీర్పు నుల్లేఖించిరి.

న్యాయమూర్తులు ఋణనివారణ సహాయ చట్టంక్రింద హైకోర్టుకు దాఖలుచేసిన దరఖాస్తులను క్రిందికోర్టులకు పంపుట ఎంత వరకు యుక్తమో యోచించుచూ, 51 లా పిల్లీలోని తీర్పు సక్రమమైనదో, కానిదో తెలుపవలసినదిగ ఫుల్ బెంచికి సదరుప్రశ్నను రిఫరుచేసిరి.

శ్రీ వి. గోవిందరాజాచారి, పి. సత్యనారాయణరాజు గారలు పిటిషనర్లతరపున నమూ, ప్రతివాదులతరపున వి. నియ్యన్న గారును వాదించిరి.

క్రొత్త అడ్వకేట్లు

చెన్నపురి, సెప్టెంబరు 8:—

ప్రధాన న్యాయమూర్తి, న్యా॥ డెంటిల్ న్యా॥ సోమయ్యగార్లు ఎదుట సి. రామన్న, పి. విశ్వనాథం, ఎ. అచ్యుతమీనన్, ఎ. గోపాలకృష్ణన్, టి. ఎస్. సద్యనాథన్, వి. కృష్ణన్ నాయర్, టి. లక్ష్మీనరసింహం, కె. శ్రీరామమూర్తి, ఎల్. రామనాథం గారలు మద్రాసు హైకోర్టు అడ్వొకేట్లుగ చేర్చుకొనబడిరి.

క్రొత్త జీవితము

అతిమూత్ర వ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల కొలదికాలములోనే, సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయామెలిన్, 20 వ శతాబ్దపు గొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులనే ఆమోదింపబడినది. తారతమ్యగరిమన (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరము లేకుండ చక్కెరను తగ్గించును.

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN FOR DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్సు: అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.
(కోరినవారికి క్యాటలాగు ఉచితము)

వేదము వేంకటరాయ శాస్త్రిగారి

సంస్కృతగ్రంథములు - సగంధరలు

మేఘసందేశము-సం. వ్యాఖ్య, తె. పూర్ణటీక రు. 2-8-0. అమరుకావ్యము - శృంగారము సం. వ్యాఖ్య, తెనుగుటీక రు. 1-0-0 పుష్పబాణవిలాసము సం. వ్యాఖ్య, తె. టీక రు. 0-8-0. హితోపదేశము-మూలము రు 0-8-0. దీనితర్జుమా అ. 8. పంచతంత్రము మూలము రు. 1-8-0. దశకుమారచరిత్రము-మూలము రు. 1-0-0. దీనితర్జుమా రు. 1-0-0 రసమంజరి-శృంగారము తె. టీక రు 1-0-0 పియకర్మికానాటిక - మూలము - తర్జుమా - నోట్సు రు 1-0-0. శబ్దమంజరి సమాసకుసుమావళి తిరుతమంజరులు రు 0-4-0. ముత్తుమువెల రు 10-12-0. సగము వెల రు 5-6-0. రఘువంశము-క్రొత్తది రు 2-8-0. శాస్త్రులవారి యమోఘములైన యుపన్యాసాదికములు అచ్చునుచున్నవి. భోపాసేవ యుచితము.

వే. వేం. శాస్త్రి, అండ్ బ్రదర్సు,
4, మల్లేశ్వరసరి సందు, లింగిసెట్టి వీధి, మద్రాసు.

ఆర్య రసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

మా ప్రసిద్ధౌషధములను ఒకసారివాడిచూడుడు:

1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము
(ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము
(బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము
(సర్వ మేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము
(వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి
(పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:—
ఆయుర్వేదభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ

హెడ్డాఫీసు: ఏలూరు.

శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.

కేటలాగు ఉచితము.

శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరిగారు

తిరువాడూరు, సెప్టెంబరు 7:—

శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరి (గుంటూరు) గారి పుత్రుడు. మధుర సీతారామయ్యర్ (కుంభకోణము) పిడేలు వి. సంతానకృష్ణనాయుడు (చేమంగుడి) మృదంగముతో సంగీతకచ్చేరి గడచిన వెల ఆగస్టు 30 వ తేది శనివారము రాత్రి 8 గంటలనుండి 12 గంటలవరకు నల్లిసమేతాలూకా విడయపురములో గొప్ప మిరాశీదార్లు సంగీతములో లక్ష్య లక్షణములలో ప్రవీణులు వీణె శేషన్నగారి శిష్యులు శ్రీ అప్పాస్వామిగారిచే ఆహ్వానింపబడి జరుపబడెను. చౌదరిగారిని బాగుగా సన్మానించిరి. (బి. వి.)

ప్రసిద్ధ సినీమా నటి రోజ్ చెప్పునది వినుడు

"నేను ఎల్లపుడు, స్టూడియోలోను యింటివద్దను ఇ క్లోజిట్ టాల్కం పౌడరునే వాడుదును. ఎందువల్ల ననగా అది శరీరమునకు మేలు జేయును."



శుభ్రమైన శరీరమునకు, మీ స్నానానంతరము వెంటనే కోల్‌గేట్సు టాల్కంపౌడరును నల్లుకొనుడు. అది చెమటను పీల్చుకొని శుభ్రమును నాజూకుగను నుంచును. చిరాకు పోగొట్టుకొనుటకు యిది సులభమైన, సుఖతరమైన మార్గము.

కోల్‌గేట్సు పిల్లలకు ఔషధీకృతమైన టాల్కం. మీ ముఖమునకు కోల్‌గేట్సు మీ యిచ్చవచ్చినన్నిసారులు అద్దుకొనుడు. పరిమళమయినది.

Colgate's TALCUM POWDERS

రెక్సోనా చర్మారోగ్యమునకు

చర్మారోగ్యమును కాపాడును కనుక మీకు చర్మ సౌందర్యమునిచ్చును

సౌందర్యమిచ్చే ఈ సబ్బు రెండువిధులను నిర్వర్తించును. ఇది చర్మారోగ్యమును కాపాడుటవలన నిశ్చయముగా అందమైన చర్మమునిచ్చును. మొదట క్రిమిఘ్నముగా పనిచేసి, తరువాత చర్మవ్యాధులను కలుగజేయు హానికరమైన దుమ్ము, మురికి ఇతర క్రిములనుండి నివారణచేయును. తరువాత దీని పుష్టికలిగించు తైలములు చర్మమును పోషించి పరిశుభ్రముగాను, క్రొత్తగాను, బలముగాను ఉంచును.

రెక్సోనాలోని —— 'కాడిల్' మీ రక్షణోపాయము.

రెక్సోనాలో కాడిల్ అనబడే - నూత్న క్రిములని సంహరించి, ఆరోగ్యమునిచ్చు ఒక అద్భుతమైన ఓషధమి శ్రమముకలదు. లేత చర్మమునకు సురక్షితమైనది. రెక్సోనా నురుగు చిన్న పిల్లలకైనను ఉపయోగించతగినంత మృదువుగానూ, నాజూకుగాను ఉండును. ఎంతలేత చర్మముసైనను పొక్కులు, కురుపులు, పొలుసులనుండి కాపాడును.

రెక్సోనా అంజనము కోతలూ, గడ్డలూ, చిడుమూ, తామరా మొదలైనవాటిని త్వరగా మాన్పును. చర్మవ్యాధులకు అఖండమైన చికిత్స.

Rexona సబ్బు, అంజనము చర్మ సౌందర్యమును రక్షించి, పెంపొందించును.

RP. 15—169 TL REXONA PROPRIETARY LIMITED

అఖిలభారత మహిళా మహాసభ

జిల్లాసభలు చేయాలి

శ్రీమతి బి. కామేశ్వరమ్మగారు బి. ఎ., యిట్లు వ్రాయుచున్నారు:—

క్రిష్ణమను వారంలో అ. భా. స్త్రీల మహాసభ 16 వ సమావేశం రాజమండ్రిలో జరుగును. ఆంధ్ర ప్రాంతము లందలి శాఖా సభలు అక్టోబరు ఆఖరులోగా జరిగి నివేదికలు పంపవలెను. కావున జిల్లా సభలు వీలయినంత త్వరలో జరిపి, ఆ సభల నివేదికలను జిల్లాలో జరిగిన పనిగూర్చి తెలుపగోరెదను.

అ. భా. సభకు జిల్లాలో ప్రతినిధిని గూర్చి ఎన్నుకోవలెను. వీలయినంత మంది స్త్రీలను ఆంధ్రదేశంలో అహ్వానసంఘ సభ్యురాండ్రుగ చేర్చుకొనవలెను.

భారత దినోత్సవం

ఉత్తర మదరాసు దేశీయ సేవాసంఘం యూనిమాస్యోను రేపు 10 వ తేదీ సాయంత్రం రాయపురం శ్రీ పి. రాఘవనాయుడు కడపటిపోటీ భారతీదినోత్సవం సందర్భమున దినమణి సంపాదకులు శ్రీ టి. యస్. చొక్కలింగంపిళ్లై యం. యల్. ఏ గారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడును. శ్రీ సంసు సుబ్రహ్మణ్యం, శ్రీ వి. రామస్వామి అయ్యంగారు, శ్రీ కె. యస్ అనంతనాగాయణ అయ్యరు, శ్రీ యం. పి. శివజ్ఞాన గ్రామణిగార్లు ఉపన్యసింతురు. సభాప్రారంభమున భారతీపాటల పోటీజరుగును.

లెనినుగ్రాడు ముట్టడి!

—(o)—

ష్లూసెనుబర్గు పట్టుకొన్నట్లు నాజీ ప్రకటన

స్పిర్ ఛానలులో ఫిన్నుల పురోగమనం

రష్యా - జర్మను యుద్ధక్రమం

లండను, సెప్టెంబరు 8:—

మాస్కో నగరమందున్న రూటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు.

లెనిన్‌గ్రాడు ప్రాంతములో పోరాటము తీవ్రంగా జరుగుచున్నది. లెనిన్‌గ్రాడు నగరానికి నైరృతిదిశ నైపునుండి జర్మనుసేనలు చాలా చేరువకు వచ్చినవి. నగరము జర్మనులు చుట్టుముట్టి దిగ్బంధనము చేసినారనుటకు వీలు లేదు. నగరమువైపుకు ఫిరంగులను బారుచేసి కాల్పులకు తగినంత దగ్గరగా జర్మనులు చేరితిమని చెప్పకొనుచున్నారేగాని అంతవరకు పమునకు జర్మనుసేనలు రాలేదు లెనిన్‌గ్రాడులోని రష్యనుసేనను అచటినుండి తొలగించి క్షేమంగా కాపాడుటవల్ల నే దీర్ఘకాలము యుద్ధము సాగించవచ్చునని యెంచి అచటి రష్యనుసేనను తొలగించినట్లేతప్ప, రష్యనులు లెనిన్‌గ్రాడు నగరమును విడిచిపెట్టిపోరు. లెనిన్‌గ్రాడులో ఫాక్టరీలకలవు. అది రష్యనులకు ముఖ్యమైన వాణిజ్యకేంద్రస్థానము. లెనిన్‌గ్రాడు భద్రముగా ఉండేయెడల రష్యన ప్రజలకు ధైర్యముగా నుండగలదు. అందువల్ల లెనిన్‌గ్రాడు రక్షణకై రష్యనుసేనలు చాలా పట్టుదలతో పోరాడుచున్నవి.

లెనిన్గ్రాడు దిగ్బంధనము

లండన్, సెప్టెంబరు 8:—

లెనిన్‌గ్రాడుకు తూర్పునైపుగా 25 మైళ్ల దూరములోనున్న "ష్లూస్ ఫ్సెక్ బర్గ్"ను జర్మనుసేనలు ఆక్రమించినవని జర్మనులు ప్రకటించుకొనుచున్నారు.

ఒనీగా సరస్సుయొక్క నైరృతి మూలనుండి లడోగా సరస్సుయొక్క ఆగ్నేయ మూలకు ప్రవహించుచున్న "స్విక్" నది వద్దకు ఫిన్లండు సేనలు చేరియున్నవి. ఫిన్లండు సేనలు లడోగా సరస్సునైపునుండి వచ్చుచున్నవి

బర్లిను, సెప్టెంబరు 8:—

జర్మను ప్రభుత్వ మొక ప్రత్యేక ప్రకటన యీ క్రిందిరీతిగా చేసెను.

జర్మను మోటారు పటాలములు జర్మను విమానదళముయొక్క తోడ్పాటుతో లెనిన్‌గ్రాడుకు తూర్పుగా ఒక రస్తామీద నున్న నీవా అనుగ్రామమును చేరెను. అచటినుండి ఇంకను తూర్పుగా జర్మనుసేనలు నడచి లడోగా సరస్సుమీద నున్న ష్లూసెల్బర్గ అను పట్టణమును జర్మను సేనలు ఆక్రమించెను. ఇప్పుడు యీ విధముగా లెనిన్‌గ్రాడు నగరమును ఒక్క సముద్రతీరము నైపున తప్ప మెట్టమీద మూడు నైపులను రష్యాలోని ఇతరప్రాంతాలతో సంబంధం లేకుండా జర్మనులు దిగ్బంధనము చేసిరి. లెనిన్‌గ్రాడు నుండి 25 మైళ్లు తూర్పున ష్లూసెల్బర్గ అను పట్టణము కలదు.

స్మాలెన్స్కు రంగంలో జర్మనులు తరిమివేయబడిరి

ఎల్నియా అను పట్టణము రష్యనులు ఆక్రమించిరి

లండన్, సెప్టెంబరు 8:—

స్మాలెన్స్కు నగరమునకు ఆగ్నేయముగానున్న యెల్నియా అను పట్టణముపద్దనుండి 9 జర్మను డివిజనులు తరిమివేయబడెను. ఎల్నియా పట్టణమును రష్యనులు ఆక్రమించిరి. జర్మనుల రేడియో స్టేషనును అచటి జర్మను మోటారు సైకిళ్లను ఇతర సామగ్రిని రష్యనులు పట్టుకొనిరి. ఒక జర్మను నీనాని సంపబడెను. 800 జర్మను సోల్జర్లు కూడా మరణించిరి. మరొక పర్యాయము రష్యను సేనలు దాడి చేసెను. 1200 జర్మనులు మరణించిరి. 500 మంది జర్మనులు ఖైదీలుగా పట్టుకోబడిరి. చాలా జర్మనులాకులు మోటారు కారులు మందుసామగ్రి కొనలు పట్టుకోబడెను. చాలామంది లు బద్దలుకొట్టబడెను.

యెల్నియా పట్టణముకొరకు 26 దినములు పోరాటం జరిగెను.

బుఖారెస్టు నగరమీద రష్యను విమానదాడి

రుమేనియా ముఖ్యపట్టణమైన బుఖారెస్టు నగరంమీదకు రష్యను విమానములు దాడిజరిపి ఆదివారంరాత్రి బాంబులు వేసెను.

జర్మను విమానసమూహం

విమాన పోరాటములందు 62 జర్మను విమానములు సెప్టెంబరు 6 తేదీని ధ్వంసం చేయబడెను.

రష్యనువిమానములు 33 మాత్రమే నష్టమైనవి.

ఒడెస్సానగరం అభేద్యదుర్గము

న్యూయార్కు, సెప్టెంబర్ 8:—

న్యూయార్కు జర్నలు అనుపత్రికకు సాల్ మెలాసుగారి రిట్లువ్రాసిరి:—

ఒడెస్సానగరమును భేదించుటకు 29 దినములనుండియు జర్మను సేనలును రుమేనియను సేనలును ప్రయత్నించుచున్నవి. శ్రేష్ఠమైన జర్మను సేనలు నాశనమగుచున్నవి.

ఒడెస్సాలోని కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శియను కొరిబానోవుగారు ఒడెస్సారేడియోలో నిన్న యిట్లు ప్రకటించిరి. జర్మనులు మనస్థావరములను మనయిండ్లు వాకిండ్లను ఆక్రమించి మనలను తమబానిసలుగా చేసికోవలెనని యత్నించుచున్నారు. నగరమును జర్మను లెన్నటికి ఆక్రమింపజాలరు. ఒడెస్సాలో నిత్యకృత్య వ్యాపారములు యథావిధిగా నిర్విఘ్నంగా జరుగుచున్నవి. ఇచటి రష్యను లందరు ఏకముఖంగా పోరాటమునకు నిశ్చయించుకొనియున్నారు.

లెనిన్‌గ్రాడు ఏవిధంగా ముట్టడింపబడుచున్నది

లండన్, సెప్టెంబర్ 8:—

యుద్ధవిమర్శకుడిట్లువ్రాయుచున్నాడు:- లడోగాసరస్సుకును బనీగాసరస్సుకును మధ్య స్విర్ అనునది కలదు. ఈ స్విర్‌నది కద్దకు ఫిన్లండు సేనలు ఉత్తరమునుండి వచ్చి చేరుచున్నవి. కాని ఆనదిమీదనున్న ఏ ప్రదేశమువద్దకుఫిన్లండు సేనలు చేరెనో తెలియజేయబడలేదు. ఈరీతిగా ఫిన్లండు సేనలు చేరినమాట నిజమైనయెడల ఇది చాలా ముఖ్యమైనవిషయమే.

ఉత్తరమున శ్వేతసముద్రము నుండి స్టాలిను కాల్వయొకటి ప్రవహించుచున్నది. ఈ కాల్వ స్విరునదితో వచ్చి చేరుచున్నది. స్విరునదికూడా ఆ కాల్వలో భాగంగా ప్రవహించుచున్నది.

వుత్తరమున మూర్మాన్సుక్కునుండి దక్షిణమునకువచ్చెడి రైలుమార్గం స్విరునదిమీదుగాదాటి లెనిన్‌గ్రాడు నగరమునకు పోవుచున్నది.

స్విరునదిమీదకు ఫిన్లండుసేనలు వచ్చి చేరినయెడల మూర్మాన్సుక్కు లెనిన్‌గ్రాడు రైలుమార్గము భేదింపబడినట్లుగాను అంతేగాక స్టాలిను కాల్వమార్గంకూడా భేదింపబడినట్లగును. ఈ రెండు మార్గములమీదుగా లెనిన్‌గ్రాడుకు సప్లయిలురాకుండా అరికట్టబడును.

లెనిన్‌గ్రాడుకు తూర్పుగాను, ఆగ్నేయ ప్రాంతంలోను చేరియున్న జర్మనుసేనలను ఉత్తరమునుండి వచ్చెడి ఫిన్లండు సేనలు కలిసికోగలవు. ఈ విధంగా లెనిన్‌గ్రాడు ముట్టడి నలువైపుల సాగింపబడినట్లగును.

ఫిన్లండు సేనలు జర్మను సేనలను యీరీతిగా కలిసికొని పట్టికన్నిఉత్తరమునఆర్కాంజేలు అను రేవునుండి మాస్కోకు పోవురైలు మార్గ మొకటి కలదు. లెనిన్‌గ్రాడుకు చుట్టు ప్రక్కల జర్మను లాక్రమించిన ప్రాంతానికి మాస్కోనగరం 250 మైళ్లదూరంలో ఉన్నది.

అయితే, ఒక సందేహం కలదు ఫిన్లండు సర్వసేనానియగు మన్నలు మానర్హీం గారు ఫిన్లండు సేనల కు ప్రాతఫిన్లండు పరిహద్దులవరకు మాత్రమే అనగా స్విరునదివరకు మాత్రమే నడిపించెదమని చెప్పియుండిరి. 4 రోజుల నుండియు స్విరునదివద్ద ఫిన్లండు సేనలు దండయాత్ర సాగించియుండెను. పెట్రోసావోస్కునుండి మహారణ్యములమధ్యగా అతివేగంగా ఫిన్లండుసేనలు నడిచి స్విరునది వద్దకు చేరినవి పెట్రోసావోస్కు పట్టణము బనీగాసరస్సు మీదనున్నది. కాని దానిని మాత్రము ఫిన్లండు సేనలు పట్టుకోలేదు. రష్యను సేనలు మూర్మాన్సుక్కు రైలుమార్గమును రక్షించుకొనుచున్నవి. ఇవకకు మరలినట్లుగా తోచుచున్నది.

ఫిన్లండు సేనలు, జర్మను సేనలు కలియకుండా రష్యనులు అడ్డు తగిలి లెదగో లేగోగా పనిచేయవలసియున్నది. జర్మను సేనలు చేరియున్న చోటుకు, ఫిన్లండు సేనలు చేరియున్న చోట్లకు మధ్య 250 మైళ్లదూరం ఉన్నది.

రష్యనులు కొత్త సేనలను యుద్ధరంగమునకు తీసికొనివచ్చుచున్నారు.

ఒడెస్సానగరమును కూడా రక్షించుటకు రష్యనులు ఇదేవిధముగా తీవ్రంగా పోరాడుచున్నారు. ఈ శీతకాలం వచ్చేలోపుగా యుద్ధము చాలా ఉగ్రముగా సాగగలదు.

శీతకాలంలో యుద్ధం తీవ్రంగా సాగును అందుకు రష్యను సన్నాహములు

మాస్కో, సెప్టెంబరు 7:—

రూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

రెండున్నరమాసములనుండియు రష్యనులు యుద్ధం చేయుచునే యున్నారు. జర్మను సేనలకు చాలా నష్టము కలుగుచునేయున్నది. అయినప్పటికిన్ని జర్మనులు కొత్తసేనలను కొత్త ఆయుధసామగ్రులను శరవరంపరగా యింకను రణరంగమునకు రప్పించుచునే యున్నారు. రష్యను లిక ముందు చేయవలసిన కర్తవ్యమేమిటి అని ఆలోచించుచున్నారు. జర్మను విమానాలు కొన్ని పాతనమోనాలు రణరంగమునకు పంపబడుచున్నవి. రష్యనులు కొత్తనమోనాల విమానాలను రణరంగమునకు పంపుచున్నారు.

మూర్మాన్సుక్కు నుండి లెనిన్‌గ్రాడుకు వచ్చెడి రైలుమార్గమును జర్మనులు ఫిన్లండు సేనలు ఆక్రమించవలెననియత్నించుచున్నారు. లెనిన్‌గ్రాడునుండి దక్షిణమునకుతూర్పు కుపోవు రయిలుమార్గములను జర్మనులు పట్టుకొనలేకుండా ఉన్నారు.

గోమెలు దాటి జర్మనులు ఇంకను దక్షిణంగా పోకుండా రష్యనులు నిరోధింపగల్గిరి. జర్మనులు ఇంకను దక్షిణంగాపోయియుండిన యెడల కీవునగరానికిన్ని యూక్రేనులోని పెద్ద యంత్రాగారస్థానములకును చాలా ప్రమాదం సంభవించియుండేది.

నీపరునదిని జర్మనులు ఇంతవరకు దాటలేకపోయిరి.

వచ్చే శీతకాలం అంతా తీవ్రయుద్ధం సాగుచునే యుండగలదన్నిరష్యనులు అంచానావేసికొనుచున్నారు.

యూక్రేనుపరగణాలోని కొన్ని యంత్రాగారములు జర్మనులవశమగుటవల్ల రష్యనులకు సామగ్రి ఉత్పత్తి చాలా తగ్గినదికాని యీరాలు పర్వతప్రాంతాలలోని లోహాయంత్రాగారములను రష్యనులు యీలోపుగా ప్రాకారంగా వృద్ధిచేయుచున్నారు. రష్యాలోని జనాన్ని కూడా యుద్ధావసర కార్యాలకు అత్యధికంగా సమకూర్చుచున్నారు. రష్యాలో తయారయ్యే ఆయుధ సామగ్రులే గాకవిదేశాలనుండికూడా ఎక్కువగా తెప్పింపబడును.

ఫ్రాన్సులోని జర్మనులు రష్యారంగమునకు పంపబడుట

లిస్బను, సెప్టెంబరు 8:—

ఫ్రాన్సులోనున్న రష్యనులు జర్మను అధికార్లను ప్రేరేపణచేసి పెంచి అధికారులచేతనే అరెస్టుచేయబడుచున్నారు. ఫ్రాన్సులో జర్మను లాక్రమించిన భాగంలోని జర్మనులు పోలెండుకు పంపబడుచున్నారు. అచటినుండివారు రష్యను యుద్ధరంగానికి పంపబడుచున్నారు.

జర్మనీలో అశాంతి

అంకారా, సెప్టెంబరు 8:—

రష్యాతో యుద్ధం యెంతకాలం యిట్లా సాగుతూ వుండవలెను? అని జర్మనీలోని ప్రజలు చాలా ఆందోళనసాగించారు.

రష్యా యుద్ధరంగంలో పట్టుకోబడిన రష్యను సేనాధిపతులను జర్మను రహస్యభటులు పట్టుకొని చాలా ఎక్కువగా హింసించుచున్నది. అట్లయినచో రష్యను లచేత పట్టికిన జర్మను సైనికులనుకూడా ప్రతీకారంగా రష్యను సైనికులు హింసింపగలరని యీ తూడ్రనియను జర్మను సైనికాధికారులు అధిక్షేపించిరి. కాని జర్మను రహస్యభటదళం చేయుచున్న పనిని హిట్లరు ఆమోదించుచున్నాడు. అందువల్ల జర్మను సైనికాధికారులకు మనస్పర్ధలుకలుగుచున్నవి.

జర్మనీలోని ప్రజలు తమ పైకమును బ్యాంకులలో దాచుకొనుటకు భయపడుచున్నారు. అందువల్ల చేతిలో ఉన్న పైకమును హోటళ్లలో ఖర్చుచేసికొని తింటున్నారు.

లండనుమీద జరిగినంత విమానదాడి బర్లినుమీద జరిగినయెడల జర్మనులు అట్టి దాడికి ఆగజాలరు.

మాస్కోపై జర్మనువిమానదాడి

లండను, సెప్టెంబరు 9:—

సోమవారంరాత్రి జర్మను విమానాలు మాస్కోమీదకు దండెత్తెను. రెండు విమానాలు మాత్రం నగరంమీదకు రాగల్గెను. అవి కొలది చిచ్చుబొంబులను ప్రేలుడు బాంబులను వేసెను. జనులు కాపురముండే యిండ్లు మూడింటికి స్వల్పనష్టము కలిగెను.

కోడూరు నారింజ

గ్రేడింగు సెంటరు ప్రారంభము

ఉత్పత్తిదారులు రైల్వేరేట్ల తగ్గింపగోరుట

(స్వకీయవిలేఖరి)

కడప, సెప్టెంబరు 7:—

ఈ బౌర్భాగ్యపు వీధుల్లో ఆరంపండ్లు ఉత్పత్తి చేయులుంటట యొక గొప్ప అదృష్టము. గాని యీ పండ్లయొక్క నామికవాల్యు (విలువ) మూలగొనుటకు తగినంతశ్రద్ధ ప్రజలు తీసుకొనకపోవుటచాలా జాలిపడవలసియుంటున్నది. అని శ్రీ యస్ రంగనాథన్, ఒ. బి. యు ఐ. సి. యస్ గారు ఈ దినము సాయంత్రం, కోడూరు పండ్లు తరగతులుగా ఏర్పఱచు కేంద్రము ప్రారంభించుతూ నుడివిరి. ఈ సమావేశమునకు అధికార అనధికారవర్గములవారు రెల్లరు యిందులో పాల్గొనిరి.

రాజంపేటతాలూకా ఆరంజి పండు ఉత్పత్తిచేయు భూస్వాములు నాలుగు సంవత్సరములుగా సహకార సంఘములద్వారా ప్రయోగమూర్కెటింగు పద్ధతిపైన వ్యాపారము సాగించుచున్నారు. అయితే వీరికి ఆర్థిక సహాయము సరుపాయము కలుగజేసి అక్రమలాభములు పొందుచున్న ప్రైవేటువేంజల్లు బారినుండి వీరిని తప్పింపగలుగుటకు క్రమలాభము "ప్రూటుగ్రోయిర్సు"అసోసియేషన్ వారు పొందగలుగుటకు మేర వేసికృషి సలుపవలసియుంటున్నది.

ఈ తాలూకా పండ్లుఉత్పత్తి దారుల సంఘము 1937 స్థాపింపబడినది. అప్పటినుండియు యుత్పత్తి క్రమక్రమముగా పెంపొందుచున్నది. మూర్కెటింగు (ఫ్రాట్లు) పద్ధతివలన ఆరంజిపండ్ల ముఖ్యత్వమును విలువను పెంపొందించగలదు. ఈపండ్లకుప్రతిత్యము డిమాండు యెక్కువగా దూరప్రదేశములనుంచి వచ్చుచున్నవి. ముఖ్యముగా గ్రేడు-ఫలములకు డిమాండు హెచ్చుచున్నది. గ్రేడింగువలన కొనువారికి, విక్రయించువారికి యిరువురికి లాభకారిగా యుంటున్నది.

మరియు రైల్వేవారు కోడూరు ఆరంజి పండ్ల రైల్వేఛార్జీలు తగ్గించువలనయునని ప్రభుత్వమువారికి విన్నవించుకొన్నట్లు శ్రీ వి. ఆర్. సత్యనారాయణగారు, ప్రూటుగ్రోయర్సు అసోసియేషన్ కార్యదర్శిగారు రిపోర్టున సూచించిరి.

(3 వ పేజీ తరువాయి)

టచేత ఈ పైన్యములజాడ కనబడినట్లులేదు. కొలదినిమిషములలోనే ఆ విమానము జడలి పోయెను.

సైనికులకు రష్యనుపట్టణములో విడిది

స్విట్జర్‌బర్గు దీవిలో దిగిన కనడాసేనలు రష్యను కార్మికులు గల ఒకపట్టణములో విడిసెను. భాష తెలియకపోయినను వీరికిని గనులలో పనిచేయుచున్న ఈ రష్యను కార్మికులకు అతిశీఘ్రముగా స్నేహము వృద్ధియయ్యెను.

జర్మను ప్రతిఘటనము లేదు

ఈదీవిలో జర్మనులున్నారనితలచి మిత్రమండలి సేనలు యుద్ధమునకు సిద్ధముగా పోయెను గాని ఒక్క జర్మన్ సైనికుడైనను లేకుండెను.

చలి విపరీతముగా నుండుటవల్ల ఈదీవి (స్పిట్జుబర్గెను) చేరగానే సైనికులకు తదనుకూలమగు దుస్తులు లొసగబడెను.

ఆపహోరాత్రములు ఇచ్చట పగలుగా నుండుకాలము గనుక ఒకవేళ జర్మనువిమానదాడులు జరుగునేమో అని సైనికులు చాలాజాగ్రత్తగా నుండిరి.

ఎచ్చటచూచినను మంచుగడ్డలు తప్ప ఇచ్చట వేరేమియుకానరావు.

సైనికదళములకు సంబంధించిన సిగ్నలర్లు మొట్టమొదట దీవిలో ప్రవేశించి వైర్లెసు కేంద్రము పట్టుకొనిరి. ఇచ్చట జర్మను లుండురేమో, వారు నార్వేలోని జర్మనులకు వైర్లెసుద్వారా తమరాక సంగతి తెలియబరతురేమో అనుభయముతో వైర్లెసు కేంద్రమును మొదటుకశపరచుకొనిరి. కాని కేంద్రము చుట్టు కాపున్నది. నార్వేజేశీయులే గనుక వారు బయటకువచ్చి సర్వరక్షణతో స్వాగతమిచ్చిరి.

కనడాదేశీయుడు సర్వసేనాని

మిత్రమండలిసేనకు కనడాదేశీయుడు సర్వసేనానిగా నుండెను. అతడు చాలా ధైర్యోత్సాహములతో ఆక్రమణ కార్యక్రమమును నడిపెను.

కనడా సైనికులతర్వాత నార్వేజేశీయులను సైనికులు దిగిరి.

సైనికులకు రష్యనుపట్టణములో విడిది

స్విట్జర్‌బర్గు దీవిలో దిగిన కనడాసేనలు రష్యను కార్మికులు గల ఒకపట్టణములో విడిసెను. భాష తెలియకపోయినను వీరికిని గనులలో పనిచేయుచున్న ఈ రష్యను కార్మికులకు అతిశీఘ్రముగా స్నేహము వృద్ధియయ్యెను.

జర్మను ప్రతిఘటనము లేదు

ఈదీవిలో జర్మనులున్నారనితలచి మిత్రమండలి సేనలు యుద్ధమునకు సిద్ధముగా పోయెను గాని ఒక్క జర్మన్ సైనికుడైనను లేకుండెను.

చలి విపరీతముగా నుండుటవల్ల ఈదీవి (స్పిట్జుబర్గెను) చేరగానే సైనికులకు తదనుకూలమగు దుస్తులు లొసగబడెను.

ఆపహోరాత్రములు ఇచ్చట పగలుగా నుండుకాలము గనుక ఒకవేళ జర్మనువిమానదాడులు జరుగునేమో అని సైనికులు చాలాజాగ్రత్తగా నుండిరి.

ఎచ్చటచూచినను మంచుగడ్డలు తప్ప ఇచ్చట వేరేమియుకానరావు.

సైనికదళములకు సంబంధించిన సిగ్నలర్లు మొట్టమొదట దీవిలో ప్రవేశించి వైర్లెసు కేంద్రము పట్టుకొనిరి. ఇచ్చట జర్మను లుండురేమో, వారు నార్వేలోని జర్మనులకు వైర్లెసుద్వారా తమరాక సంగతి తెలియబరతురేమో అనుభయముతో వైర్లెసు కేంద్రమును మొదటుకశపరచుకొనిరి. కాని కేంద్రము చుట్టు కాపున్నది. నార్వేజేశీయులే గనుక వారు బయటకువచ్చి సర్వరక్షణతో స్వాగతమిచ్చిరి.

కనడాదేశీయుడు సర్వసేనాని

మిత్రమండలిసేనకు కనడాదేశీయుడు సర్వసేనానిగా నుండెను. అతడు చాలా ధైర్యోత్సాహములతో ఆక్రమణ కార్యక్రమమును నడిపెను.

కనడా సైనికులతర్వాత నార్వేజేశీయులను సైనికులు దిగిరి.

అందరు అదే చెప్పుదురు

Fateh, Lahore (Urdu)
Fateh, Lahore (Urdu)
Sanjeevani, Lahore (Urdu)
Tej, Delhi (Urdu)
...a good and 'cheap' soap.. 'Hindustan Times, Delhi (English)
...एक अच्छे दामपर साबुनोंके गुण और सुगन्ध रखता है।..... ...सगुनको व्यवहार कर हमने इसे सन्तोषजनक पाया। स्वदेशी साबुनको प्रोत्साहन मिलना चाहिये।. Vishwamitra, Calcutta (Hindi)
...इतना सस्ता होने पर भी यह साबुन, बाजार में इस मूल्य पर मिलने वाले अन्य साबुनों से उच्च कर व्यवहार से सस्ता है।..... Vir Arjun, Delhi (Hindi)
One of the best soaps in the market, perhaps the best manufactured in India, is 'Vatni'.....For a quality soap it is extraordinarily cheap..... National Herald, Lucknow (English)
...a king of toilet soaps.. has a nice flavour.. Amrita Bazar Patrika, Calcutta (English)
बाजार और उपयोग में बड़ा अच्छा... Nav-Bharat, Nagpur (Hindi)
...used by the most orthodox Hindus even in sacred Benares...This pure soap — entirely free from adulterants — should be included in the toilet accessories of every home in India. Sunday Standard, Bombay (English)
যাহার উপভোগের স্বদেশী সাবান গন্ধদান করেন, তাহার যাবতীয় কামনা পূরণ।... Ananda Bazar Patrika, Calcutta (Bengali)
Rahbar-E-Deccan, Hyderabad (Dn) (Urdu)
Andhra Patrika, Madras (Telugu)
Ananda Vikatan, Madras (Tamil)
Gujarat Samachar, Ahmedabad (Gujarati)
Sindh Samachar, Karachi (Sindhi)
Bombay Samachar, Bombay (Gujarati)
...to fill the prevailing general need for a low-priced quality toilet soap...made to their usual high standards...deserves the increasing popularity that is greeting it. Bombay Chronicle, Bombay (English)
Kesari, Poona (Marathi)
Prajamata, Bangalore (Kanarese)
Malabar Mail, Ernakulam (Malayalam)

ఉత్తరమునుండి దక్షిణ మువరకు, తూర్పు నుండి పడమరవరకు—ఉర్దూలో అయినను తెలుగులోనైనను, బెంగాలీలోనైనను, గుజరాతీ, ఇంగ్లీషులో ఐనను లేక మన యితర భాషలోనైనను అందరు దానినే చెప్పుదురు. ఒక్కమాసపు పసిశిశువైన మా క్రొత్త 'వత్ని'కి అభివందనములు కుప్పలుతిప్పలుగా వచ్చి చేరుచున్నవి. మేమేమాత్రమును ఆశ్చర్యపడలేదు. నిజానికి 'వత్ని'ని గురించి వారు చెప్పునది సత్యము. ఒక ప్రత్యేకమైన భారతదేశపువిడ్డ. ఎక్కడనైన బహుమతులను బడయును—బొద్దుగాను, బలముగాను, ఆరోగ్యముగానున్నది—ఆకొలుతు మూడు—లతోనే మీరు ఆనందకరమైన, బిడ్డయొక్క ముద్దులు ముచ్చటలు అనుభవించగలరు. నేడే దానిని కొనుడు, మీరుకూడ అదే చెప్పుదురు.

Godrej గోద్రెజ్ Vatni వత్ని (మాతృభూమియొక్క)

వనస్పతి టాయిలెట్ సబ్బులు

ఏ యితర శ్రేష్ఠమైనసబ్బుతో పోల్చినను యిది ఉత్తమమైన టాయిలెట్ సబ్బని అందరిచేతను శ్లాఘింపబడినది. గోద్రెజ్ వారి చాపీ బ్రాండు టాయిలెట్ సబ్బులన్నిటికంటెనే యీ పెద్ద క్రొత్త సబ్బు నూటికి 100 పాళ్లు పరిశుభ్రమైనది, జంతువు క్రొవ్వు కలియనిది. దానిలోని మూలికల నూనెల ముచ్చటైన, మృదువైన, సువాసన గల నురుగు చిట్టచివరవరకు మీ చర్మమునంతను నునుపుగాను, చల్లగాను నుంచును. అ. 3 చూ॥ (చిన్నసైజు కేకులుకూడ దొరుకును) అది నిజముగా అసమానమైన జాతీయ సబ్బుఅయివున్నది.

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్ సేల్సు డిపార్టుమెంటు డిలైల్‌రోడ్, బొంబాయి.

మిత్రమండలి సైనికులకు ప్రజలూపగిన స్వాగతము ఎన్నడును మరువతగ్గది కాదు

ఇచ్చటిప్రజలు బ్రిటనుకు పోవుటకు చూపిన ఆ గుర్తా యింతింత కాదు.

సైనికులను కొనివచ్చిన నావలలో ఒకటి తిరిగి పోవునపుడు వీరిని బ్రిటనుకు మోసికొని పోయెను.

బ్రిటిషు పత్రికల ప్రశంస

యూర్కుషైరు పోస్టుపత్రిక సంపాదకీయము:—

"రష్యా యుద్ధనియమాలంగా ఆర్కటిక్ సముద్రప్రాంతముల ఆక్రమణమునకు ఆవశ్యకత ఏర్పడినది. నార్వేను జయించిన తర్వాత చాలాకాలము జర్మనులు ఈ దీవులవంకకు తమ దృష్టి మళ్లించలేదు. ఇప్పుడు రష్యాయుద్ధరంగములకు సైన్యములను సప్లయిలను మోసికొనిపోవు శకటసమూహములు నడుపుటకు బొగ్గు అవసరము. కనుక ఈబొగ్గు గనులిప్పుడు అవసరమైనవి. జర్మను లిచ్చటి బొగ్గును తీసికొనుట కిచ్చటనలెన్ మొదలు పెట్టిరి. ఆ బొగ్గు ఇక వారికి లభించదు.

బ్రిటిషు ఆక్రమణమునకింత కన్న ఎక్కువ ప్రాముఖ్యము లేదని తలచుటపొరపాటు. స్పిట్జ్‌బర్గెను ఆక్రమణము ఇతర స్థలముల ఆక్రమణకు ప్రారంభము మాత్రమే. ఆస్థలములు స్పిట్జ్‌బర్గుకన్న యుద్ధము సాగించుటకెక్కువ సహాయకారులుగా నుండగలవు".

రష్యాకు సప్లయిలుపంపుటకు క్రొత్తమార్గం

డెయిలీ ఎక్స్‌ప్రెసు సంపాదకీయము:—

"వర్షి యూనుండ రష్యాకు దక్షిణపు ప్రదేశమునుండి బ్రిటను సప్లయిలను పంపుచున్నది. కాని మరియొక సప్లయి మార్గముండుట అవసరము. సప్లయిలు రష్యాకు యెంతో త్వరగా చేరిన అంతిమించిది. స్పిట్జ్‌బర్గెను నుండి రష్యా ఉత్తర భాగమునకు సప్లయిలు పంపవచ్చును."

NACET BLADES

3 మేకుల రేజర్సుకు

"NACET" REGD. TRADE MARK MADE IN ENGLAND

నాసెట్ బ్లేడ్లు

నాసెట్ బ్లేడు పల్చటి పదునైన అంచులతో నిజముగా సుఖమైన క్షౌరము నొసగును. మీకు ప్రతి నాసెట్ బ్లేడు త్వరగా పుష్కలముగా అమోఘమైన మనోహరమైన క్షౌరము చేయునని నమ్మండి—ప్రతి క్షౌరము వీలయినంత చౌక ఖర్చులో లభించును.

I.N.B.I.

స్మాల్ కాజెస్ కోర్టు:

కార్పొరేషను సభ్యత్వతగాదా

సాక్షివిచారణకు గాను 16 వ తేదీకి వాయిదా

(యం. ఏ. ఆజింగారు)

మదరాసు, సెప్టెంబరు 9:—

మద్రాసు కార్పొరేషను సభ్యుడు శ్రీ కె. వెంగటస్వామినాయుడు, ఎస్. సత్యమూర్తి, గద్దర రంగయ్యనాయుడు, పి ఎం. అదికేశవులునాయకర్ గారలు కార్పొరేషను సభాధ్యక్షుడు చేసినలుకు వరుసగ మూడుమాసములు హాజరుగాకపోవుటవలన వారి సభ్యత్వము ఉన్నదీ రద్దయినదీ, తెలుపకలసినదిగ మదరాసు కార్పొరేషను కమిషనరు దాఖలు చేసిన దరఖాస్తును, అదికారణమున తన సభ్యత్వమును గూర్చిన మీమాంసపై శ్రీయుత లక్ష్మీనిలక్ష్మీపతి దాఖలుచేసిన దరఖాస్తును విచారించియుండిన స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి నేడు తీర్పు చెప్పవలసియుండెను. దరు కార్పొరేషను సమావేశములకు నోటీసులు నాలుగు లక్ష్మీనిలక్ష్మీపతి గారికి పంపిన సందర్భమునను, శ్రీ ఆదికేశవులునాయకర్ తప్పనిసరి సభ్యులకు రెండు సందర్భములను నోటీసులు అందజేసిన విషయమై తేయుకు సందేహము కలిగినది గావున అందనట్లు సాక్ష్యము బుజువుచేయవలసి ఉన్నదని జడ్జి కోరిరి. అందుకుగా సాక్షులు విచారణకు కేసును సెప్టెంబరు 16 వ తేదీ మంగళవారమునకు ఉభయపక్షముల అంగీకారముపై జడ్జి వాయిదావేసిరి.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.